

# డేంజర్ డెంగీ..!

**-నగరంలో యువ డాక్టర్ మృతి - నగరాన్ని వణికిస్తున్న విష జ్వరాలు**
**-ఆసుపత్రుల్లో పెరుగుతున్న బాధితులు -ముందస్తు జాగ్రత్తతోనే నివారణ సాధ్యం**

**హైదరాబాద్, జూలై 10, ప్రభాతవార్త**
నగరంలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. వైరల్ ఫీవర్, డెంగ్యూ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. ఆస్పత్రులకు క్యూకడుతున్నారు. డెంగ్యూతో యువడాక్టర్ దిలీప్ మృతి చెందారు. గత కొన్ని రోజులుగా డెంగ్యూతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ చనిపోయాడు. ఈ మేరకు మంగళవారం ఖమ్మం జిల్లాలో దిలీప్ అంత్యక్రియలు జరిగాయి. గతేడాది దిలీప్‌కి వివాహం జరిగింది. ఆయన కాచిగూడలోని గ్లోబల్ హాస్పిటల్ నిర్వాహిస్తున్నాడు. దీంతో డెంగీ, విష జ్వరాలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కాలనీలు, బస్తీలు అనే తేడా లేకుండా విషజ్వరాలతో బాధపడుతున్నవారి సంఖ్య ఒక్కసారిగా గణనీయంగా పెరిగింది. జ్వరాలతో రోగులు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. నగరంలో ఫీవర్, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల వద్ద రోగుల రద్దీ విపరీతంగా ఉంది. చిన్నారుల నుంచి పెద్దల వరకు డెంగీ బారిన పడుతున్నారు. ఏ ఆసుపత్రిలో చూసినా ఈ వ్యాధితో చేరిన వారే ఎక్కువగా కనిపిస్తున్నారు. విషజ్వరాలు, డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నా వారి మాటలు నీటిమూటలుగా మారుతున్నాయి. విషజ్వరాలతో, డెంగ్యూతో చిన్నపిల్లలు ఎక్కువగా ఆస్పత్రులు పాలవుతున్నారు. నగరంలోని నిలోఫర్, పీవర్ ఆస్పత్రులలో పాటు ప్రైవేటు ఆసుపత్రులలో విషజ్వరాలు, డెంగ్యూ బారినపడిన వారు చికిత్స పొందుతున్నారు. ఈ వ్యాధులకు ప్రమాదన కారణం దోమలు అని తెలిసి వాటిని పూర్తిగా నివారించి ప్రజలకు రక్షణ కల్పించాల్సిన అధికారులు నామమాత్రపు చర్యలు చేపడుతూ చేతులు దులుపుకుంటున్నారు. విషజ్వరాలు డెంగ్యూ బారినపడుతున్నది ఎక్కువగా మురికివాడలకు చెందిన పిల్లలే కావడంతో వారిలో పేదవారు ప్రభుత్వ ఆసుపత్రులకు ఆశ్రయిస్తుండగా, కొద్దిగా స్తోమత ఉన్నవారు ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నరు. విష జ్వరాలో అంత పెద్ద ప్రమాదం లేప్పటికీ డెంగ్యూతో పెద్ద ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. డెంగ్యూ జ్వరం 'ఏడిస్ ఈజిప్ట్' అనే ఆడ దోమ పగటి పూట నొప్పి రాకుండా కుట్టడం వల్ల వస్తుందని, నియో బిబిసి చిల్డ్రన్ ఆస్పత్రి ఎండి, ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ మంజుకొండ రంగయ్య పేర్కొన్నారు. డెంగ్యూ బారిన పడకుండా పిల్లలకు పూర్తి రక్షణ కల్పించాలని ప్రతి ఇంటిలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. డెంగ్యూ వ్యాధికి కారణం, వ్యాధి రాకుండా తీసుకునే జాగ్రత్తలను ఆయన వివరించారు.

### డెంగ్యూ లక్షణాలు..

డెంగ్యూ వ్యాపించినప్పుడు చలితో అతి జ్వరం మొదలవుతుంది. ఒళ్లు నొప్పులు, ఎముకల నొప్పులు ఉంటాయి. విపరీతమైన తలనొప్పి, కనుగుడ్లు లాగడం, శరీరం కమిలిపోవడం, శరీరంపై దుద్దులు రావడం, చిన్న పిల్లలకు గొంతు నొప్పి, వాంతులతో మొదలు కావచ్చు. ఈ జ్వరాన్ని అశ్రద్ధ చేస్తే రెండవ స్టేజికి డెంగ్యూ హేమరేజిక్ పీవర్‌గా మారుతుందని డాక్టర్ రంగయ్య వివరించారు. డెంగ్యూ హేమరేజ్ ఫీవర్‌గా మారితే రక్తస్రావం కావడం, శరీరం నుంచి చిగుర్ల ద్వారా ముక్కు ద్వారా, చిన్న పేగులతో, మూత్రపిండాలలో, చర్మంలోగాని రక్తస్రావం కావచ్చని తెలిపారు. అతిగా కడుపులో నొప్పి, వాంతులు, హై ఫీవర్ లక్షణాలు ఉంటాయని తెలిపారు. ఊపిరితిత్తులలో నీరు రావడం, బిపి తగ్గిపోవడం, నాడి బలహీనం కావడం, శ్వాస ఇబ్బందిగా ఉండడం, ఇతర అవయవాలు చెడిపోయే అవకాశం ఉంటుంద న్నారు.

### డెంగ్యూ వ్యాధికి తీసుకోవాల్సి ర జాగ్రత్తలు..

డెంగ్యూ వ్యాధిని అశ్రద్ధచేస్తే ప్రాణాంతకమవుతుంది. డెంగ్యూ లక్షణాలను కొందరు అమ్మవారు అనుకొని ఎలాంటి చికిత్స చేయించరని, దీనితో అది ముదిరిపోతుందని ,ఆదశలో ఆస్పత్రికి తీసుకెళ్లినా కొన్నిసార్లు ప్రయోజనముండదని వైద్యులు పేర్కొంటున్నారు. అనుభవమున్న వైద్యులు డెంగ్యూను తొందరగా గుర్తిస్తారని, కొన్నిసార్లు వైరల్ జబ్బులు కూడా డెంగ్యూ మాదిరిగానే కనిపిస్తాయని, ఇలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రక్త పరీక్షలో తెల్లరక్తకణాలు తక్కువగా రావడం, రక్తం చిక్కపడడం వల్ల డెంగ్యూ హేమరేజ్ జ్వరం నుంచి షాక్ సిండ్రోమ్ వెళుతున్నట్లు సూచిస్తుందన్నారు. డెంగ్యూ నివారణకు వ్యాక్సిన్ లేదని, ఒకసారి కుట్టిన దోమ కుట్టబోయిన వైరస్ అదే వ్యక్తికి రెండవసారి వేరే వైరస్ దోమ కుట్టినట్టయితే డెంగ్యూ వ్యాధి తీవ్రంగా వ్యాపించే అవకాశముందన్నారు. ఈ వ్యాధికి ఎలాంటి యాంటిబయాటిక్ మందులు లేదని, కేవలం సపోర్టు ట్రీట్‌మెంట్ అనగా ఐ ఫ్లుయిడ్స్ మాత్రమే వాడాలని పేర్కొంటున్నారు. డెంగ్యూ వైరస్‌తో ఉన్న దోమ వంద గజాల కంటే ఎక్కువ దూరం పోలేదని, ఆ దోమ ద్వారా మనిషికి వైరస్‌చేరి అదే వ్యక్తి ఇతర ప్రాంతాలకు వెళ్ళినప్పుడు అరోగ్యమైన దోమ ఆవ్యక్తి నుంచి వైరస్ తీసుకొని ఇతరులకు కుట్టినప్పుడు వ్యాధి సోకుతుందన్నారు.

# ఘనంగా బల్కంపేట్ ఎల్లమ్మ తల్లి రథోత్సవం..





**సంజీవరెడ్డి నగర్, జూలై 10, ప్రభాతవార్త**
బల్కంపేట ఎల్లమ్మ రథోత్సవం బుధవారం సాయంత్రం నేత్రపర్వంగా సాగింది. మంత్రి పొన్నం ప్రభాకర్ విచ్చేసి పూజలు నిర్వహించారు. అమ్మవారి రథాన్ని లాగి రథోత్సవాన్ని ప్రారంభించారు. రథం ముందు డప్పు చప్పుళున్ల, కళాకారుల ప్రదర్శనలు, మహిళల కోలాటం ఆడుతూ, పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. రథోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం, రథోత్సవంలో కొద్దిపాటుగా తోపులాటలు, కళ్యాణం రోజు మహిళా జర్నలిస్టును, రథోత్సవం రోజున ఓ మంత్రి ఫోటో గ్రాఫర్‌పై పోలీస్ సిబ్బంది దురుసుగా ప్రవర్తించగా ఆ విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు తెలియజేయగా.. దానికి కారణమైన వారిని అక్కడి నుంచి పంపించేసి రథోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించేలా చూసుకున్నారు. భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు, ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాట్లను చేసిన జీహెచ్ఎంసి, విద్యుత్, దేవాదాయ శాఖ, పోలీస్ యంత్రాంగంను ట్రాఫిక్ పోలీసు సిబ్బందిని, ఆర్అండ్‌బీ, వాటర్ వర్క్స్, సమాచార శాఖ, అగ్నిమాపకశాఖ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. వీరితో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులను, భక్తులకు సేవలనఉ అందించిన వాలంటీర్లను అభినందించారు. ఆలయ కమిటీ సభ్యులు, ప్రింట్ ఎలాక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ కార్పొరేటర్ కేతినేని సరళ, సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జీ కోట నీలిమ, ఆలయ చైర్మన్ సాయిబాబాగౌడ్, ఈఓ అంజనీదేవి, ఆలయ సిబ్బంది రంగు రమేష్, హైమవతి, మాజీ పాలకమండలి సభ్యులు అశోక్ యాదవ్, ఆంజనేయులుయాదవ్, హనుమంతరావు, కట్ట బలరాం, వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిసెట్టి ఐఎఎస్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మరోసారి చేదు అనుభవం..

మంత్రి ఫోటో గ్రాఫర్‌ను పోలీసులు అడ్డుకున్నారు. మంత్రి దృష్టికి ఈ విషయం వెళ్ళడంతో పోలీసులపై మంత్రి సీరియస్ అయ్యారు. అప్పటి వరకు అక్కడే ఉన్న గొడవకు కారణమైన పోలీస్ కానిస్టేబుల్‌ను అక్కడి నుంచి తప్పించారు.

# డెంగ్యూ నియంత్రణలో అందరూ భాగస్వాములు కావాలి

**-ఏఎంహెచ్‌వోలు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు**
**: మేయర్ గద్వాల్ విజయలక్ష్మి**
**-ప్రజలకు నమ్మకం కలిగేలా భరోసా కల్పించాలి**
**: కమిషనర్ ఆమ్రపాలి**



అధికారులతో సమావేశమైన మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ ఆమ్రపాలి తదితరులు

**హైదరాబాద్, జూలై 10, ప్రభాతవార్త:**
డెంగ్యూ నియంత్రణలో అందరూ భాగస్వాములు కావాలని జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ పిలుపునిచ్చారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్‌రూంలో బుధవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ ,కమిషనర్ అమ్రపాలి కాటాతో కలిసి వైద్యఆరోగ్యశాఖ ,ఎంటమాలజీ, శానిటేషన్ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మేయర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ ..ప్రతిసంవత్సరం రెగ్యూలర్‌గా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, దోమల నియంత్రణకు నగర వ్యాప్తంగా పలు కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. వర్షాకాలం అయినందున ,దోమలతో డెంగ్యూ, మలేరియా ,చికెన్ గున్యా తదితర వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతోపాటు ,విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే దోమల నియంత్రణతోపాటు వ్యాధులు తగ్గుముఖం పడతాయన్నారు. నగరంలో డెంగ్యూ ప్రబలుతున్న దృష్ట్యా ,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చేయాల్సిన పనులు , చేయకూడని పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యఆరోగ్యశాఖ విభాగం అధికారులకు సూచించారు. ఏఎంహెచ్‌వోలు తమ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కమిషనర్ అమ్రపాలి మాట్లాడుతూ ప్రజలకు నమ్మకం కలిగేలా ఆయా అధికారులు సమన్వయంతో పనిచేసి భరోసా కల్పించాలన్నారు. ప్రజలనుంచి ఎలాంటి ఫిర్యాదులు లేకుండా పనిచేయాలని కోరారు. మాన్‌సూన్ సీజన్‌లో వ్యాధులు ప్రభలకుండా ఆయాశాఖల అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక డ్రైవ్ చేపట్టి అన్ని ప్రభుత్వ ,ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్‌లో ప్రతిరూం లో దోమల నివారణ స్ప్రేచేయాలని, సీజన్‌లో వచ్చే వ్యాధులపై ప్రజలకు అవ గాహన కల్పించి అప్రమత్తం చేయాలన్నారు. ప్రతిఫ్రైడే డ్రైడేగా పాటించి పదిని మిషాల పాటు తమతమ ఇళ్లలో ఉన్న నీటి నిల్వలలను ,చెత్తను పడేయం, దోమలు నివాసం చేసే ఖాళీ సీసాలు, డబ్బాలు, ఇతర వస్తువులు శుభ్రం చేసు కునేలా చైతన్యపరచాలని సూచించారు. అనంతరం జాయిన్ దిఫైట్ అగెనెస్ట్ డెంగ్యూ ( డెంగ్యూకు విరుద్దంగా పోరాటంలో భాగస్వామ్యం కావాలి) అన్న పోస్టర్‌ను మేయర్ విజయలక్ష్మీ, కమిషనర్ అమ్రపాలితో కలిసి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో శానిటేషన్ అడిషనల్ కమిషనర్ రవి కిరణ్, సిఎంహెచ్‌వో డా క్టర్ పద్మజారాణి, ఎంటమాలజీ ఛీప్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి చోరీ కేసును చేధించిన పోలీసులు

**-24 గంటలోనే నిందితుడి అరెస్టు, బంగారం రికవరీ**



**హైదరాబాద్, జూలై 10, ప్రభాతవార్త:** నార్సింగిలోని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి హరిబాబు ఇంట్లో దోపిడీకి గురైన బంగారు ఆభరణాలు బుధవారం రికవరీ చేశారు. దీనికి సంబంధించిన వివరాలను రాజేంద్రనగర్‌లోని డిసిపి కార్యాలయంలో నార్సింగ్ సిఐ హరికిషన్ రెడ్డితో కలసి డిసిపి శ్రీనివాస్ వెల్లడించారు... ఇంటికి తాళం వేసి తన కుటుంబసభ్యులతో కలిసి విజయవాడ వెళ్ళిన హరి బాబు ఈ నెల 9వ తేదీన ఇంటికి తిరిగివచ్చి, దొంగతనం జరిగిన ఆనవాళ్ళను గుర్తించారు. తన గదిలోని అల్మారా పగలగొట్టి ఉండడం, రూ.1కోటి విలువ చేసే బంగారు ఆభర ణాలు లేకపోవడంతో, నార్సింగి పోలీసులను ఆశ్రయించారు. దాంతో రంగంలోకి దిగిన పోలీసులు ఘటనా స్థలంలోని వేలుముద్రలతో పాటు ఇతర ఆధారాలను క్లూస్‌టీమ్ ద్వారా సేకరించారు. వేలిముద్రలను పాత నేరస్థుల వేలి ముద్రలతో పోల్చి చూడగా, చోరీ చేసిన నిందితుడు గంధంగూడా ఆర్‌జీకే కాలనీ నివాసి సి.ప్రవీణ్‌గా తేలింది. దాంతో పోలీసుల బృందం అతడిని బుధవారం ఉదయం ఇంటివద్దే అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి 7 వజ్రాల హారాలు, 10 బంగారు గొలుసులు, 3 బంగారు గాజులు, 2 వజ్రపు ఉంగరాలు, 6 బంగారపు ఉంగరాలు, 15 చెవి కమ్మలు, ఒక పాపిడి బిళ్ళ, ఒక ఐప్యాడ్, రిస్ట్ వాచ్ స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఫిర్యాదుదారుడు హరిబాబు కుటుంబానికి సమాచారం అందించారు.



# హైదరాబాద్ వార్త

# నగరంలో రిక్రూట్‌మెంట్ చీటింగ్...

**-హెచ్చరిస్తున్న సైబర్ క్రైమ్ నిపుణులు**
**-నౌకరీ, షైన్ వంటి వెబ్‌సైట్ల నుంచి డేటా సేకరణ**
**-దేశవిదేశీ ఉద్యోగాల పేరుతో మోసం**



**హైదరాబాద్, జూలై 10, ప్రభాతవార్త:**
నిరుద్యోగులను టార్గెట్ చేస్తూ రిక్రూట్‌మెంట్ మోసాలు పెరుగుతున్నట్లు సైబర్ క్రైమ్ నిపుణులు గుర్తించారు. ప్రతీ ఏడాదీ చదువులు పూర్తి చేసుకుని బయటకొచ్చే విద్యార్థుల్లో నిరుద్యోగుల సంఖ్య అధికమవ్వడంతో, వారిని టార్గెట్ చేస్తూ రిక్రూట్‌మెంట్ మోసాలు మరిన్ని జరగనున్నట్లు హెచ్చరిస్తున్నారు. ఉద్యోగాల పేరుతో మోసాలు చేసే సైబర్ నేరగాళ్ళలో ప్రముఖ ఎమ్ఎన్‌సీ కంపెనీల్లో పనిచేసిన అనుభవజ్ఞులు కూడా ఉంటారని చెబుతున్నారు. వర్క్ టైమింగ్స్, షిఫ్ట్స్, క్యాబ్ ఫెసిలిటీ, ఎలవెన్సులు, జీత భత్యాలు తదితర వివరాలు చెప్పి నిరుద్యోగులను మభ్యపెట్టి వారు నుంచి రిజిస్ట్రేషన్ ఫీజ్, కన్సల్టెన్సీ ఫీజ్ పేరుతో భారీ ఎత్తున డబ్బు వసూలు చేసిన దాఖలాలు గుర్తు చేశారు. వారు చెప్పే జీతాల మొత్తం సంఖ్య ఉద్యోగులు సామాన్యంగా సంపాదించేంతే ఉండడంతో నిరుద్యోగులు నమ్మి మోసపోతున్నారన్నారు. నౌకరీ, షైన్, వర్క్ ఇండియా వంటి వెబ్‌సైట్లలో డబ్బు చెల్లించి ఉద్యోగాల వేటలో ఉన్న అభ్యర్థుల వివరాలు సేకరిస్తూ, నకిలీ ఇంటర్వ్యూలు నిర్వహించే మోసగాళ్ళతో జాగ్రత్తగా వ్యవహరించమని సైబర్ క్రైమ్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. గతంలో గూగుల్ కంపెనీలో ఉద్యోగాల పేరు చెప్పి ఇంటర్వ్యూ చేసిన అభ్యర్థుల వద్ద నుంచి వేల రూపాయలు వసూలు చేసిన కేటుగాళ్ళు, మరుసటిరోజే కార్యాలయం ఖాళీ చేసేసిన ఘటన తెలిసిందే. ఖైరతాబాద్‌లోని అమేజాన్‌లో ఉద్యోగాల పేరుతో నకిలీ ఇంటర్వ్యూలు జరుగగా, రిజిస్ట్రేషన్ ఫీజ్ కట్టి మోసపోయిన అభ్యర్థులు పోలీసులను ఆశ్రయించారు. ఇటీవలె గచ్చిబౌలీలో రైస్‌వరల్డ్ ఇండియా అనే నకిలీ సంస్థ ఉద్యోగులు ఒక్కొక్కరి నుంచి సెక్యూరిటీ డిపాజిట్ల పేరుతో రూ.50 వేలు వసూలు చేసి, తరువాత కంపెనీ మూసేసినట్లు ప్రకటించింది. దాంతో రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటువంటి రిక్రూట్‌మెంట్ మోసాల్లో సెక్యూరిటీ డిపాజిట్ కట్టమని ఎవరైనా అడిగితే తక్షణమే 1930 కి గానీ, 8712665171కి గానీ సమాచారం అందించమని సైబర్ సెక్యూరిటీ పోలీసులు తెలిపారు.

**విదేశీ ఉద్యోగాల పేరుతో వల:**
స్థానికంగా ప్రైవేటు ఉద్యోగాల పేరుతో మోసాలు ఒక పక్క జరుగుతుంటే, విదేశీ ఉద్యోగాల పేరుతో నియామకాల స్కామ్‌లు అధికమవుతున్నాయి. ఇటీవలె ఉద్యోగాల పేరుతో యువకులను విదేశాలకు తరలించి బలవంతంగా సైబర్ మోసాలకు పాల్పడేలా చేసిన రిక్రూట్‌మెంట్ రాకెట్‌ను రెండు తెలుగు రాష్ట్రాల పోలీసులు ఛేదించారు. విదేశాల్లో ఉపాధి కోసం చురుగ్గా ప్రయత్నించే గ్రాడ్యుయేట్ల ఆసక్తిని కొందరు కేటుగాళ్ళు క్యాష్ చేసుకోవాలని భావిస్తున్నారు. విదేశీ ఉద్యోగాలకు ప్రయత్నించేవారు ఆచితూచి వ్యవహరించాలని సైబర్ క్రైమ్ నిపుణులు హెచ్చరించారు. నకిలీ జాబ్ ఆఫర్ ఏదైనా నిర్దిష్ట పరిశ్రమకే పరిమితమవ్వకుండా ఏ రంగంలోనైనా ఉండవచ్చని చెబుతున్నారు. తాజాగా సౌధీ అరేబియాలో జీజాన్ యూనివర్శిటిలో ఉద్యోగం పేరుతో హైదరాబాద్‌కు చెందిన యువకుడి నుంచి రూ.4లక్షలు మోసంచేసిన నిందితుడు నిశాంత్ కుమార్ రాయ్‌ను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. అరబ్ దేశాల్లో ఉద్యోగాల నియామకం పేరుతో డిల్లీకి చెందిన నిశాంత్ మరింత మందిని మోసం చేశాడు. పోలీసుల కథనం ప్రకారం, ఆర్పిజ్ వెబ్ టెక్నాలజీస్ పేరుతో ఒక ప్రైవేట్ సంస్థను నిర్వహిస్తున్న నిందితుడు, షైన్, టైమ్స్ జాబ్స్, నౌకరీ వంటి వెబ్‌సైట్ల నుంచి అభ్యర్థుల డేటా సేఖరించి, పక్కా పథకం ప్రకారం నోయిడాలోని ఒక కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశాడు. కొంత మంది టెలీకాలర్స్‌ను నియమించి, వారితో అభ్యర్థులకు ఫోన్లు చేయించి అరబ్ దేశాల్లో ఉద్యోగాల పేరుతో వీసా ఫీజ్, రెజిస్ట్రేషన్ ఫీజ్, జీఎస్‌టీ, సెక్యూరిటీ డిపాజిట్ తదితర పేర్లతో డబ్బులు వసూలు చేసి మాయమయ్యాడు. ఈ నేపథ్యంలో నగరానికి చెందిన బాధితుడి ఫిర్యాదు వల్ల రంగంలోకి దిగిన సైబర్ క్రైమ్ పోలీసుల బృందం, డిల్లీ పోలీసుల సాయంతో నిందితుడిని అరెస్ట్ చేశారు. విదేశీ ఉద్యోగాల విషయంలో అభ్యర్థులు పలు రకాలుగా విచారించి నిర్ణయం తీసుకోవాలని, అనుభవజ్ఞుల సూచనలు పాఠించి జాగ్రత్త పడాలని సైబర్ క్రైమ్ నిపుణులు సూచించారు.

## ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటాం

**-ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు**



గాయత్రినగర్‌లోని సున్నం చెరువు పార్కులో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న శాసన సభ్యులు మాదవరం కృష్ణారావు, కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్.

**యూసుఫ్‌గూడ, జూలై 10, ప్రభాతవార్త :**
ప్రజా సమస్యలను తీర్చేందుకు తామెప్పుడు అందుబాటులో ఉంటామని ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. బుధవారం గాయత్రినగర్‌లోని రాక్‌గార్డెన్ సున్నంచెరువు పార్కులో స్థానిక కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్, వివిధ శాఖల అధికారులతో కలిసి పార్కుకు పరిశీలించారు. ఈసందర్భంగా పార్కులో వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా తులసీనగర్ కాలనీలో పర్యటించగా స్థానికులు నిత్యం ఎదుర్కొంటున్న నీటి సమస్య వీధిదీపాలు వెలగడం లేదని ట్రాన్స్‌ఫార్మర్లకు ఫెన్సింగ్ ఏర్పాటుచేయాలని, శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్థంభాలను మార్చాలని దోమల సమస్య అధికంగా ఉందని ఫాజింగ్ చేయాలని ఆయన దృష్టికి తీసుకురాగా వీటన్నింటిని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఈఈ సత్యనారాయణ, ఏయి రంజిత్, జలమండలి డిజిఎమ్ రవి, నియోజవర్గం మైనార్టీసెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, ప్రధాన కార్యదర్శి పిల్లితిరుపతి, కోఆర్డినేటర్ వీరారెడ్డి, నాగులసత్యం, గాయత్రినగర్ అధ్యక్షులు సంజీవరెడ్డి, తులసీనగర్ అధ్యక్షులు సామకొండల్‌రెడ్డి, రాములు, శ్రీనువాస్ కొండం సంపత్‌రెడ్డి, జావేదుద్దీన్, జితేందర్, సంజీవ, మహేందర్‌రెడ్డి, పార్వతమ్మ, సత్యమ్మ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- టిటిఐ ఎసిపి శంకరరాజు**



ట్రాఫిక్ పై అవగాహన కల్పిస్తున్న టీటీఐ ఏసీపీ జి.శంకరరాజు.

**బేగంపేట జులై 10,ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిసిట్యూట్ ఏసీపీ జి.శంకరరాజు అన్నారు. బేగంపేట టీటీఐ ఆధ్వర్యంలో మలక్‌పేట యశోదా ఆస్పత్రిలో వైద్య సిబ్బందికి రోడ్డు ప్రమాదాలు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ జి.శంకరరాజు మాట్లాడుతూ కొందరు వాహన దారులు సిగ్నల్స్ పడినా వాహనాలు ఆపకుండా వెళుతూ ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. త్వరగా వెళ్లాలన్నా ఆతృత వారిని ప్రమాదాల బారిన పడేట్లు చేస్తుందని, దీంతో వారితో పాటు ఇతర వాహనదారులు కూడా ప్రమాదాల బారిన పడుతున్నారని, అన్నారు. ముఖ్యంగా రెడ్ సిగ్నల్ పడినప్పుడు తప్పకుండా వాహన దారులు తమ వాహనాలను నిలిపి ఉంచాలన్నారు. 2023 సంవత్సరంలో 65,413, 2022లో 42,261సిగ్నల్ జంపింగ్ కేసులు నమోదయ్యాయన్నారు. వాహనాలు నిర్లక్ష్యంగా నడపరాదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 150మంది వైద్య సిబ్బంది రిటైర్డ్ డీసీపీ దివ్యచరణ్, గోపాల్ రావు, జనరల్ మేనేజర్ ఆఫ్ ఆపరేషన్ హేమచంద్ర బాబు, ఏజీఎం రాజశేఖర్ ఎల్ అండ్ డి మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలకు వ్యవసాయ పాలిటెక్నిక్

**-రిజిస్ట్రార్ డాక్టర్ రఘురామిరెడ్డి**



**అత్తాపూర్ జూలై10,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ ప్రొఫెసర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రభుత్వ,ప్రైవేటు వ్యవసాయ ,అగ్రి ఇంజనీరింగ్ పాలిటెక్నిక్‌లలో ప్రవేశాలకు బుధవారం నుంచి కౌన్సిలింగ్ ప్రారంభమైంది. రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహిస్తున్న ఈ కౌన్సిలింగ్‌ను రిజిస్ట్రార్ డాక్టర్ రఘురామిరెడ్డి ప్రారంభించారు. పాలిసెట్-2024లో 455 ర్యాంకు పొందిన అరియా జరీన్‌కు జగిత్యాలలోని వ్యవసాయ పాలిటెక్నిక్‌లో ప్రవేశం కల్పిస్తూ ధ్రువపత్రాలను అందజేశారు. అలాగే పాలిసెట్‌లో 690ర్యాంకు సాధించిన లోకేష్ కంపసాగర్‌లోని వ్యవసాయ పాలిటెక్నిక్‌లో ప్రవేశం కల్పించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ రఘురామిరెడ్డి మాట్లాడుతూ....వ్యవసాయ రంగంలో నిపుణులైన మానవ వనరుల అందించేందుకు వ్యవసాయ పాలిటెక్నిక్ కోర్సును విశ్వవిద్యాలయం ప్రవేశపెట్టిందని తెలిపారు. ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేసి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఈ కోర్సు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పాలిటెక్నిక్స్ డాక్టర్ జమునా రాణి, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్, సహ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేటుగాళ్లు అరెస్టు



పోలిసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

**అత్తాపూర్ జూలై10,ప్రభాతవార్త :**
గంజాయి విక్రస్తున్న కేటుగాళ్లను పట్టుకున్న సంఘటన అత్తాపూర్ పోలిసు స్టేషన్ పరిధిలో చేటోచేసుకుంది. పోలిసులు వివరాల ప్రకారం...అత్తాపూర్ పరిధిలోని ముషక్ మహల్ పాత భవనం వద్ద కొందరు కేటుగాళ్ల గంజాయి విక్రస్తున్నారని పక్కా సమాచారంతో రాజేంద్రనగర్ ఎస్ఓటి పోలిసులు దాడులు జరిపి ఐదు మందిని రెడ్ హ్యాండ్‌డెగ్ పట్టుకుని వారి వద్ద నుంచి రెండున్నర కిలోల గంజాయితో పాటు ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

### కేర్‌లో మహిళా స్పృహలో ఉండగానే మెదడుకు శస్త్రచికిత్స

**అఫ్జల్‌గంజ్, జూలై 10ప్రభాతవార్త:** అనారోగ్యంతో భాదపడుతున్న ఓ మహిళకు న్యూరో విభాగం వైద్యులు అరుదైన బ్రెయిన్‌శస్త్ర చికిత్స చేసి ప్రాణాలు కాపాడిన సంఘటన ఎం.జె మార్కెట్ సమీ పంలో ఉన్న కేర్ ఆసుపత్రిలో సమావేశంలో ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ నగరానికి చెందిన ఓ మహిళా కొంత కాలంగా ఆమెకు కాంట్రాస్ట్ మెదడులో కణిత పెరగడం తో దాని వల్ల ఆమె ప్రాణానికి ప్రమాదం వాటిల్లడంతోకుటుంబ సభ్యుల సలహా మేరకు ఆసుపత్రిలో చేరినట్లు తెలిపారు. ఆ మహిళా కాంట్రాస్ట్ ఎంఆర్ఐ వైద్యపరీక్షులునిర్వహించగా మెదడులో కణితి ఉన్నట్లు గుర్తించారు. ఈ సర్జరీ అనేది ఆరుదైనదని రోగి స్పృహలో ఉన్నప్పుడే సర్జరీ అనేది ఆరుదైన శస్త్రచికిత్స చేసినట్లు తెలిపారు. న్యూరోసర్జరీ విభాగం వైద్యులు డాక్టర్ అరుణారెడ్డి, భవానీప్రసాద్, ఆనస్థిషీయా హెచ్ఓడి డాక్టర్ఇర్ఫాన్ అహ్మద్ వైద్య బృందం సుమారు 2గంటలు శ్రమించి రోగిని స్పృహలోఉంచి శస్త్ర చికిత్స చేశారు. ఈవిధానాన్ని వైద్యపరిబాషలో అవేక్ క్రానియో టమి అని అంటారని తెలిపారు. ప్రస్తుతంమహిళా ఆరోగ్యంగా ఉందని, త్వరలో డిశ్చార్జి చేస్తామన్నారు.

## టిఎన్‌జిఓ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం



**గన్‌ఫౌండ్రి జూలై10 ప్రభాతవార్త:** తెలంగాణ నాన్‌గజిటెడ్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో కేంద్ర కమిటి అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలను ఘనంగా సన్మానించారు. నగరంలోని లలిత కళాతోరణంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో తెలంగాణ నాన్ గజిటెడ్ కేంద్ర కమిటి అధ్యక్షులు మారం జగదీశ్వర్,ఇటివల నూతనంగా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో జనసమితి అధ్యక్షులు కొదందరామ్,హైదరాబాద్ జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్, కార్యానిర్వాహక కమిటి అధ్యక్షులు కె.ఆర్ రాజ్‌కుమార్,తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు ఎల్లూరి శ్రీనివాసరావు,వివిధ జిల్లా అధ్యక్షులు,కార్యదర్శులు,యూనిట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడం కూల్చివేత

**బేగంబజార్,జూలై10(ప్రభాతవార్త:** జాంబాగ్ డివిజన్ పరిధిలోని శంకర్‌బాగ్‌లోని అక్రమ నిర్మాణాలను జిహెచ్ఎంసిఅధికారులు కూల్చి వేశారు.జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్దంగా ఓ వ్యక్తి బహుళ అంతస్తును నిర్మించగా న్యాయస్థానం ఆదేశాల మేరకు బేగంబజార్ పోలీసులు బందోబస్తు మధ్య అక్రమ కట్టడాలను జిహెచ్ఎంసి టౌన్‌ప్లానింగ్ఎసిపి సయ్యద్ ఉద్దీన్,సెక్షన్ అధికారి ముఖేష్‌సింగ్,జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి కూల్చివేశారు. శంకర్‌బాగ్‌లో జస్‌రాజ్‌జైన్ 42గజల స్థలంలో జిహెచ్ఎంసి నిబంధనల ప్రకారం జి.ఓ2 అనుమతి ఉన్నది.కాని జస్‌రాజ్‌జైన్. జిహెచ్ఎంసి నిబంధలను తుంగలో తొక్కి జి.ఓ 5 పెంట హౌస్ అక్రమ నిర్మాణం చేపట్టారు.కాగా సమీప ఇంటినిర్వాహకులు మొహమ్మద్ సల్మాన్,జస్‌రాజ్ జైన్ నిబంధనలకు విరుద్దంగా బహుళ అంతస్థులను నిర్మాణం చేపడుతున్నారని జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేశారు.న్యాయస్థానం ఆదేశాల మేరకు టౌన్‌ప్లానింగ్ ఏసిపిసయ్యద్‌ఉద్దీన్,సెక్షన్ అధికారి ముఖేష్‌సింగ్, జిహెచ్ఎంసి సిబ్బంది బేగంబజార్ పోలీసుల కలసి ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు పర్యవేక్షణలో కట్టడాలను కూల్చివేశారు.

### చెట్ల కొమ్మలను తొలగించిన కంటోన్మెంట్ బోర్డు సిబ్బంది



5వ వార్డులో చెట్ల కొమ్మలను తొలగిస్తున్న కంటోనె మ్మంట్ బోర్డు

**కంటోన్మెంట్,జూలై 10 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ 5వ వార్డు సంజీవయ్య నగర్ కాలనీలో విద్యుత్ తీగలను అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను బుధవారం బోర్డు సిబ్బంది తొలగించారు. విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు అడ్డంగాఉండడంతో విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు సీనియర్ కాంగ్రెస్ నేత గజ్వెల్ భరత్ దృష్టికి తెచ్చారు. ఆయన విజ్ఞప్తి మేరకు బోర్డు సిబ్బంది విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు.

## తల్లి జన్మనిస్తే వైద్యుడు పునర్జన్మనిస్తాడు

### -టిటిఐ సిఐ రామ్‌చందర్

**బేగంపేట జూలై 10,ప్రభాతవార్త :** తల్లి జన్మనిస్తే వైద్యుడు పునర్జన్మనిస్తాడని,అలాంటి వైద్య వృత్తిలో ఉన్న వారు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిసిట్యూట్ ఇన్స్‌పెక్టర్ వి.రామ్‌చందర్ అన్నారు.బుధవారం బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిసిట్యూట్ ఆధ్వర్యంలో దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ నర్సింగ్ వైద్య సిబ్బంది మరియూ విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు మరియూ నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ వి.రామ్‌చందర్ మాట్లాడుతూ యువత ముఖ్యంగా అతివేగంతో వాహనాలపై ప్రయాణిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారని,కొందరు అత్యుత్సాహంతో సిగ్నల్స్ జంప్ చేస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు.డ్రైవింగ్ లేకుండా వాహనాలు నడిపితే రూ 5000లు జరిమానాతో పాటు మూడు నెలల జైలు శిక్ష కూడా విధిస్తారని అన్నారు.కార్యక్రమంలో ఆంధ్ర మహిళా సభ స్కూల్ ఆఫ్ నర్సింగ్ వైద్య సిబ్బంది మరియూ విద్యార్థులు టీటీఐ సిబ్బంది పాల్గొన్నారు.

### చేనేతకు అండగా నిలవాలి : అంబటి శ్రీనివాస్



చేనేత కళా ప్రదర్శన బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న అంబటి శ్రీనివాస్.

**మెహిదీపట్నం, జూలై 10, ప్రభాతవార్త :** చేనేతకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలంగాణ ప్రాంత పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చేనేత రంగం రోజురోజుకు చతికిల పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ పద్మశాలి మహిళా సంఘం వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షురాలు గుంటక రూప సదాశివ్ ఆధ్వర్యంలో నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో చేనేత కళ ప్రదర్శన మరియు అమ్మకం కార్యక్రమాన్ని ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు రెండు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుండడంతో బుధవారం కార్వాన్‌లో ప్రదర్శనకు సంబంధించిన బ్రోచర్‌ను అంబటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల నుంచి చేనేత కళాకురులే స్వయంగా పాల్గొని చేనేత కళా ప్రదర్శన మరియు అమ్మకం, చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న నేతన్నల ఆకలి చావులను నిర్మూలనే లక్ష్యంగా నేతన్నలకు అండగా నిలవడంతో పాటు మార్కెటింగ్ కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని నగరంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రజలందరు పెద్ద సంఖ్యలో పాల్గొని చేనేత వస్త్రాలు ధరించి చేనేతలను ఆదరించాలని కోరారు.

## కార్మికులకు కనీస వేతనం నిర్ణయించాలి : చంద్రశేఖర్

**నిజాంపేట్, జూలై 10, ప్రభాతవార్త**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ స్కీం వర్కర్స్, కాంట్రాక్ట్, క్యాజువల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, అలాగే కార్మికులకు కనీస వేతనం 26వేలు నిర్ణయించాలని సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ అన్నారు. బుధవారం కార్మికుల డిమాండ్స్‌డే సందర్భంగా బాచుపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో నిరసన కార్యక్రమం, బాచుపల్లి మండల ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని సింగరేణి బొగ్గు గనులను సింగరేణి ప్రభుత్వ సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల గడువు ముగిసిన వెల్ఫేర్ కార్డులను రెన్యువల్ చేయాలన్నారు. కొత్త వాళ్లని బోర్డులో నమోదు చేసుకోవాలని డిమాండ్ చేశారు.

# చాకలిచెరువులో గుర్రపుడెక్క తొలగింపునకు శ్రీకారం

**శేరిలింగంపల్లి, జూలై 10 ప్రభాతవార్త**

జలకళను సంతరించుకుని నిత్యం కళకళలాడే చాకలిచెరువు కాలక్రమేణా కళతప్పుతోంది.. శేరిలింగంపల్లిడివిజన్‌కు మణిహారంలా..శోభాయామానంగా మెరిసే చెరువు గుర్రపుడెక్కతో నిండి జీవం కోల్పోతోంది.పాలకుల అలక్ష్యం,ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వెరసి జలసిరుల చాకలిచెరువు నిర్జీవమై వెలవెలబోతోంది. ఒకవైపు దోమలు.. మరోవైపు కుళ్లికంపుకొడుతూ చెరువు పరిసరాలు దుర్గంధపూరితమయ్యాయి.శేరిలింగంపల్లి డివిజన్‌లోని చాకలిచెరువు గతంలో నీటి సంపదతో ఓ వెలుగువెలిగింది.చెరువు చుట్టుపక్కల ప్రాంతాలైన ఆదర్శనగర్,నెహ్రూనగర్, సురభికాలనీ, పాపిరెడ్డినగర్‌కాలనీ,లింగంపల్లి,రాజీవ్‌గృహకల్ప వంటి కాలనీలకు ప్రధానమైన నీటి వనరులను అందించే కల్పతరువుగా ఉండేది. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ పడగనీడలో చెరువులు కనుమరుగవుతున్న నేపథ్యంలో చాకలిచెరువు గత వైభవాన్ని కోల్పోయింది. చెరువు మొత్తం గుర్రపుడెక్కతో పూడిపోవడంతో దోమల విజృంభణ తారాస్థాయికి చేరుకుంది. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల మురికివాడల్లో డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు విస్తరించటం పరిపాటిగా మారింది. తరచూ పాపిరెడ్డినగర్‌కాలనీ, రాజీవ్ గృహకల్ప, నెహ్రూనగర్, ఆదర్శనగర్ కాలనీ వాసులు పలు సీజనల్ వ్యాధులతో ఆసుప్రతుల పాలవుతున్నారు. ఈ విషయమై స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్‌కు, అధికారులకు పలుమార్లు స్థానికులు ఫిర్యాదు చేయటంతో స్వయంగా కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ రంగంలోకి దిగారు.

**గుర్రపుడెక్క తొలగింపుకు రాగం చొరవ**

శేరిలింగంపల్లి డివిజన్‌లో గల చాకలిచెరువులో అత్యధికంగా పెరిగిన గుర్రపుడెక్కను తొలగించాలని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందుకున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ నేరుగా రంగంలోనికి దిగారు. సర్కిల్ ఎంటమాలజీ ఏఈ కిరణ్‌తో కలిసి బుధవారం చెరువును పరిశీలించారు. చెరువులో దట్టంగా పెరిగిన గుర్రపుడెక్కతో దోమలు విజృంభించటం,దోమల లార్వా అధికంగా పెరటం గమనించిన కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్ దోమల నివారణకు ఒకవైపు చర్యలు తీసుకుంటూనే మరోవైపు గుర్రపుడెక్క తొలగింపు ప్రక్రియను ప్రారంభించారు. అప్పటికప్పుడే చెరువులో గుర్రపుడెక్కను చెరువులోనుంచి తొలగించేందుకు మిషనరీని రప్పించి అధికారుల పర్యవేక్షణలో పనులకు శ్రీకారం చుట్టారు.

**చెరువుతో పాటు ప్రజలను కాపాడుకుంటాం: కార్పొరేటర్**



గుర్రపుడెక్కను తొలగింపు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

చాకలిచెరువులో గుర్రపుడెక్క పెరిగిపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, చెరువుతో పాటు ప్రజలను కాపాడుకుంటామని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని, అదే విధంగా విపరీతంగా చెరువులో పెరిగిన గుర్రపు డెక్కను కూడా ప్రత్యేకంగా మిషనరీని రప్పించి తొలగింపు పనులను నిర్వహిస్తున్నామన్నారు. దోమలు ఉత్పత్తి కాకుండా ఉండేందుకు గాను లార్వా దశలోనే దోమలను నిర్మూలించేందుకు చెరువులో స్ప్రే చేయిస్తున్నామన్నారు. స్థానికులు తమ చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఏలాంటి వైరల్ ఇన్ఫెక్షన్లు రాకుండా నివారించుకోవచ్చని ఆయన సూచించారు.

# వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి ఇవ్వాలి

### -మాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ చెన్నయ్య



సమావేశంలో మాట్లాడుతున్న చెన్నయ్య, రమేష్, శ్రీధర్‌రావు తదితరులు

**హైదరాబాద్,జూలై 10,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించి రాష్ట్ర ఏర్పాటులో ముఖ్యభూమిక పోషించిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు మాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్యకోరారు. ఈమేరకు బుధవారం మాలమహానడు జాతీయ కార్యాలయంలో జేసీ వర్కింగ్ చైర్మన్లు గోపోజు రమేష్ ,మన్నె శ్రీధర్‌రావులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎస్సీ,ఎస్టీ బిసి మైనార్టీలకు ఎల్లప్పుడూ అండగా ఉండే వివేక్ వెంకటస్వామికి మంత్రిపదవి లభిస్తే ఆవర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈనేపథ్యంలో ఆయనకు మంత్రి పదవి కేటాయించాలని మాల ప్రజాసంఘాల జేఏసీ, తెలంగాణ మాల మహానాడు, అంబేడ్కర్ యువజనసంఘం బేగరిసంఘం సహా 15దళిత సంఘాలు తీర్మాణం చేసి కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌కు విజ్ఞప్తి చేస్తున్నాయన్నారు.కాకా వెంకటస్వామి జీవితాంతం కాంగ్రెస్‌పార్టీలో ఉన్నారనిదేశంలో రాష్ట్రంలో కాంగ్రెష్‌పార్టీ విజయంలో భాగస్వాములు అయ్యారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ కార్యకర్తలను నాయకులకు అండగా నిలుస్తున్నారని ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని వివేక్‌కు మంత్రిపదవి ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు వినయ్‌కుమార్, పంజాగుట్ట విగ్రహ కమిటీ అధ్యక్షులు భాను ప్రకాశ్, గ్రేటర్ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్, మాలమహానాడు గ్రేటర్ వైస్ ప్రెసిడెంట్ గోకుల్ కళ్యాణ్, డాక్టర్ కుమార్, ఎల్లస్వామి, బొట్టు అనిల్, గిరి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులాల అభ్యున్నతికి ప్రభుత్వం చొరవ చూపాలి : బీసీ ఐక్యసంఘాల వేదిక



ఎంబీసీ చైర్మన్ జైపాల్‌ను సత్కరిస్తున్న టీజీబీసీ జేఏసీ నేతలు

**శేరిలింగంపల్లి, జూలై 10 ప్రభాతవార్త**

వెనుకబడిన తరగతుల బీసీ కులాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేయాలని,ఆ దిశగా ఎంబీసీ చైర్మన్‌గా జైపాల్‌ను నియమించటం శుభపరిణామమని తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు భేరి రామచందర్‌యాదవ్ అన్నారు. కా ంగ్రెస్ సీనియర్ నాయకుడు, పీజేఆర్ ముఖ్య అనుచరుడు, బీసీ ఉద్యమ నాయకుడైన జెరిపేటి జైపాల్ ఎంబీసీ చైర్మన్‌గా నియమితులవటంతో ఆయనను తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక ఆధ్వరంలో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు భేరి రామచందర్‌యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్‌కే సాయన్న ముదిరాజ్‌లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో బీసీలకు సముచిత స్థానం కల్పించటానికి సిద్దంగా ఉందని, బీసీ నేతగా కాంగ్రెస్‌పార్టీని వీడకుండా సుధీర్ఘ కాలం నీతి, నిజాయితీతో పార్టీ కోసం పనిచేసిన జెరిపేటి జైపాల్ సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంబీసీ చైర్మన్‌గా నియమించటం ఆనందదాయకమన్నారు. చట్టసభల్లో బీసీలకు రావాల్సిన వాటాలోనూ, బీసీ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ పథకాలలోనూ అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్ర వాయప్తంగా 54శాతం మేరకు ఉన్న బీసీలకు అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా బీసీల జనగణన,లోకల్ బాడీ ఎన్నికలల్లో రిజర్వేషన్లను 54శాతం ఇవ్వాలని, నిరుద్యోగ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న యువతకు ఉద్యోగాలు కల్పించాలని వారు కోరారు. 122 బీసీ కులాలకు అధికారంలో వాటాలేకపోవడం వల్ల ఎన్నో సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాబోయే మునిసిఫల్ కార్పొరేషన్, మునిసిపాలిటి, సర్పంచ్,ఎంపీటీసీ, జడ్పిటీసీ,లోకల్‌బాడీ ఎన్నికలల్లో బీసీ గణన ద్వారా జనాబాను లెక్కించి దామాషా పద్దతిలో రిజర్వేషన్ కల్పించాలని,ఎస్సీ,ఎస్టీ మాదిరిగా తమకు కూడా సరైన పద్దతిలో న్యాయం జరిగే విధంగా చూడాలని ఎంబీసీ చైర్మన్ జైపాల్‌ను కోరినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బీసీ ఐక్యవేదిక అధ ్యక్షులు రమేశ్‌యాదవ్, ఉపాధ్యక్షులు నర్సింగ్‌ముదిరాజ్,ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి డి.కృష్ణ,కాంగ్రెస్ యూత్‌నేత కుమార్‌యాదవ్, గొర్ల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, అభిమానులు,కార్యకర్తలు, బీసీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు సముచిత స్థానం

**యూసుఫ్‌గూడ, జూలై 10, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పోరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా బంద్రు శోభారాణి పదవి బాధ్యతలు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న సీతక్క.

కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు సముచిత స్థానం కల్పించిన గొప్ప నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనీ మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. బుధవారం మధురానగర్‌లోని బాల రక్షణ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా బంద్రు శోభారాణి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి సీతక్క ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి మహిళా శిశుసంక్షేమ శాఖ డైరెక్టర్ నిర్మలాకాంతి వెస్లీ ఐఎఎస్, కార్పొరేషన్ ఎజిఎమ్ పద్మావతి పాల్గొనగా మంత్రి సీతక్క శోభారాణితో ప్రమాణ స్వీకరణం చేయించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మహిళల సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి శోభారాణి అనీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమె సేవలను గుర్తించి ఆమెకు చైర్మన్‌గా అవకాశం ఇచ్చారన్నారు. అనంతరం చైర్మన్ శోభారాణి మాట్లాడుతూ తనకు చైర్మన్‌గా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అదేవిధంగా ఈ శాఖమంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.మహిళా అభివృద్ధికి మంత్రి సీతక్క సహకారంతో కార్పొరేషన్ తరపున తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

# పేకాట రాయుళ్ళ అరెస్టు

### -రూ.25 వేల నగదు, సెల్‌ఫోన్లు, పేకాట సెట్లు స్వాధీనం

**సరూర్‌నగర్, జూలై 10 ప్రభాతవార్త:** మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జిల్లెలగూడ అర్పిత ఎన్‌క్లేవ్ కాలనీలో త్రీ కార్డ్స్ ఆడుతున్న ఏడుగురు పేకాటరాయుళ్ళను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు వారి వద్ద నుండి రూ.25,120 నగదును, నాలుగు సెల్‌ఫోన్లను, నాలుగు పేకాట సెట్లను స్వాధీనం చేసుకొని కేసును నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. మంగళవారం సాయంత్రం అర్పిత ఎన్‌క్లేవ్‌లోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ రాంబాబు పోలీసులతో పాటు ఎల్‌బినగర్ ఎస్ఓటి టీంతో కలిసి దాడులు చేశారు. ఈ మేరకు నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పట్టుబడిన వారిలో సైదాబాద్‌కు చెందిన గుర్రం వెంకట్‌రెడ్డి, బి.కృష్ణమూర్తి, నాగోల్‌కు చెందిన జి.అనిల్‌రెడ్డి, ఎస్.ప్రవీణ్‌కుమార్, మీర్‌పేట్‌కు చెందిన కరుణాకర్‌రెడ్డి, ధాతునగర్‌కు చెందిన ఆర్.శ్రీనివాసరావు, హస్తినాపురంకు చెందిన కె.రమేష్‌రెడ్డిలు ఉన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి..

**పేట్ బషీరాబాద్, జూలై 10, ప్రభాతవార్త**

మూడు ముక్కలాట స్థావరంపై పోలీసులు బుధవారం దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురిని అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 71,670 రూపాయల నగదును, ఆరు సెల్ ఫోన్లను, ఒక సెట్ ప్లేయింగ్ కార్డులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సుభాష్ నగర్‌లో ఫ్యాన్ల మ్యానుఫ్యాక్టరింగ్ పరిశ్రమలో మూడు ముక్కలాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఉమేష్ ఎండి.సిరాజ్, ఉమేష్, మనోజ్ కుమార్, రాజేష్ కుమార్, సురేష్, హరిరామ్ సింగ్‌లను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసారు.

## గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి..

**జగద్గిరిగుట్ట, జూలై 10, ప్రభాతవార్త**

వృద్దుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జూన్ 17వ తేదీన జగద్గిరిగుట్టలోని ఓపి చౌరస్తాలో 55 నుండి 65 సంవత్సరాల మధ్య వయస్సు గల ఒక వృద్దుడు అపస్మారక స్థితిలో కనిపించాడు. చట్టుపక్కల వాళ్ళు అతన్ని చికిత్స కోసం గాంధీ ఆసుపత్రిలో చేర్చారు. జూలై 5వ తేదీనా గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడి వివరాలు తెలయరాలేదు. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరణించిన వ్యక్తి వివరాలు.. లేత గోధుమ రంగు చొక్కా, లేత నీలం రంగు ప్యాంటు, అతను పింక్, తెలుపు టవల్ ధరించాడు. ఎవరికైనా వివరాలు తెలిస్తే జగద్గిరిగుట్ట పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**చార్మినార్,జూలై 10 ప్రభాతవార్త :**

విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 11వ తేదీ గురువారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటలు వరకు తాడ్‌బన్, ఖాజాపహాడి, కాలీకమాన్ స్కూల్,కాలాఫత్తర్ పోలీస్ స్టేషన్, మోచికాలనీ తదితర బస్తీలలో విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు ఫలక్‌నుమా సిబిడి ఎడిఇ మధుసూధన్ రెడ్డి తెలిపారు.

### బల్కం పేట ఎల్లమ్మ తల్లికి బంగారు బోనం సమర్పణ



బంగారు బోనం సమర్పణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

**చార్మినార్,జూలై 10 ప్రభాతవార్త :** ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా బుధవారం భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి అధ్యక్షులు గాజుల అంజయ్య ఆధ్వర్యంలో బల్కంపేట శ్రీ ఎల్లంతల్లికి బంగారు బోనం సమర్పించారు.సప్త మాతృకలకు-సప్త బంగారు బోనం సమర్పణలో భాగంగా బుధవారం హైదరాబాద్ పాతబస్తీ మీరాలం మండి శ్రీ మహంకాళేశ్వర మందిరం నుంచి ఊరేగింపుగా బయలుదేరి బల్కంపేట శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయానికి చేరుకున్నారు.దేవాలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ ఎల్లమ్మ తల్లికి బంగా పాత్రలో నైవేద్యం,పట్టు వస్త్రాలు,ఒడి బియ్యం,బంగారు బోనం సమర్పించామని కమిటి అధ్యక్షులు గాజుల అంజయ్య వెల్లడించారు.కాగా ఊరేగింపులో జోగినీ నిశా క్రాంతి నృత్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో పాతబస్తీకి చెందిన వివిధ దేవాలయాల కమిటీల ప్రతినిధులు మధుసూధన్ యాదవ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

### మొహర్రంకు అన్ని ఏర్పాట్లు : సిపి శ్రీనివాస్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సిపి కె.శ్రీనివాస్‌రెడ్డి

**చార్మినార్,జూలై 10 ప్రభాతవార్త :** మొహర్రంకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేశామని నగర పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.మొహర్రం సందర్భంగా పాతబస్తీలో షియా ముస్లిం మత పెద్దలు,పలు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులతో నిర్వహించిన మావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్బంగా నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మొహర్రం సందర్భంగా ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులతో సమన్వయ కమిటి సమావేశాన్ని నిర్వహించామని తెలిపారు.మొహర్రాన్ని పురస్కరించుకుని గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలియజేశారు.అంతకు ముందు ఎంఐఎం శాసన సభ్యులు మీర్‌జుల్ఫికర్ అలీ,మెరాజ్ హుస్సేన్,షియా ముస్లిం మత పెద్దలు మొహర్రంకు కావలసిన అన్ని వసతులు కల్పించాలని అధికారులను కోరారు. సమావేశంలో అడిషనల్ సిపి విక్రమాన్ సింగ్,సౌత్ జోన్ డిసిపి స్నేహ మెహ్రా,అడిషనల్ డిసిపి షేక్ జహంగీర్,మీర్‌చౌక్ ఎసిపి వెంకటేశ్వరరావు,ఎమ్మెల్సీ మీర్జా రియాజ్ హుల్ హసన్ అఫెంది,కార్పొరేటర్ సోహెల్ ఖాద్రితో పాటు పలు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ కళ్యాణం ఘనంగా నిర్వహించడం సంతోషకరం

### -టిపిసిసి అధికార ప్రతినిధి కోట నీలిమ



ఎల్లమ్మ పోచమ్మ పూజల్లో పాల్గొన్న కోటనీలిమ, నందిని మల్లు తదితరులు

**హైదరాబాద్, జూలై 10,ప్రభాతవార్త:** యావత్ తెలంగాణ ప్రజలు భక్తితో కొలిచే బల్కంపేట్ ఎల్లమ్మ పోచమ్మ కళ్యానోత్సవం కన్నుల పండగగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ,సనత్‌నగర్ ఇంచార్జ్ కోట నీలిమ అన్నారు. బుధవారం అత్యంత వైభవంగా జరిగిన ఎల్లమ్మ తల్లి రథోత్సవంలో ఆమె తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సతీమణి నందిని మల్లుతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ ఈఏడాది బల్కంపేట్ ఎల్లమ్మ కళ్యాణం ఎంతో వైభవంగా జరిగిందన్నారు. ప్రభుత్వం,దేవాదాయ శాఖ,మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌ల పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు అందించిన సహకారం మరువలేనిదన్నారు. అనేకమంది కాంగ్రెస్ కార్యకర్తలు వాలంటీర్లుగా నియమించి భక్తుల కోసం పలుసేవలు అందించామని తెలిపారు. కళ్యాణం, రోథోత్సవం ప్రశాంతంగా ముగిసిందని, అందుకు సహకరించిన పోలీసులకు ,జిహెచ్ఎంసి సిబ్బందికి ,ఇతర ప్రభుత్వ అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# దక్షిణ మధ్యరైల్వే మీడియా టూర్



వివరాలను వెల్లడిస్తున్న అధికారి

**తార్నాక, జూలై 10 ప్రభాతవార్త:** దక్షిణ మధ్యరైల్వే బుధవారం సికింద్రాబాద్‌లోని క్రూబుకింగ్ లాబీ అండ్ రన్నింగ్ రూమ్‌లో లోకోపైలట్‌లు, అసిస్టెంట్ లోకో పైలెట్లు, రన్నింగ్ స్టాఫ్ అందిస్తున్న సౌకర్యాలపై మీడియా టూర్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ ఎం.గోపాల్ రైలు కార్యకలాపాలల్లో పాల్గొనె ఫ్రంట్ లైల్ రన్నింగ్ సిబ్బంది బాగోగులపై అధిక ప్రాధ్యాన్యతనిస్తుందన్నారు. సమయపాలన, రైళ్లను సురక్షితంగా నడపడంలో ఈ అంశాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. రన్నింగ్ రూమ్ లోకో పైలట్‌లకు అనుకూలమైన మానసిక ప్రశాంత వాతావరణాన్ని కల్పిస్తూ రైళ్ల సజావుగా నడపడానికి వారి శ్రేయస్సు చురుకుదన్నాని కాపాడుకవడంలో సహాయపడుతుందన్నారు. సికింద్రాబాద్ రన్నింగ్ రూమ్‌లో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే 60 మంది సిబ్బందికి సౌకర్యవంతమైన వసతి కల్పిస్తున్నామని చెప్పారు.అనంతరం దక్షిణ మధ్యరైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎ.శ్రీధర్ మాట్లాడుతూ సురక్షిత కార్యకలాపాల్లో లోకో రన్నింగ్ సిబ్బంది పాత్ర, సిబ్బందికి సాధ్యమైన సౌకర్యాలను అందించడంపై వివరించారు. వారికి అత్యంత సౌకర్యవంతమైన వాతావరణాన్ని అందించడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సికింద్రాబాద్ క్రూబుకింగ్ లాబీ అత్యంత రద్దీగా ఉండే పని ప్రదేశంలో ఒకటగా ఉందన్నారు. ప్రతి రోజు సుమారు 800 మంది సిబ్బంది విధులకు సంతకం చేయడం జరుతుందన్నారు. సికింద్రాబాద్, విజయవాడ, గుంటూరు, గుంతకల్, బల్హార్షా, షోలాపూర్, పర్లి తదితర ప్రాంతాలకు రైళ్లను నడిపే పనిలో వారు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు ఎం.గోపాల్, బి.వెంకటేష్, విశాల్ తధితరులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయస్థాయి మేజిక్ ఫెస్టివల్‌లో డాక్టర్ రాజు ప్రతిభ

**శేరిలింగంపల్లి, జూలై 10 ప్రభాతవార్త**

అంతర్జాతీయ మేజిక్ ఫెస్టివల్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఎంఐజీకాలనీకి చెందిన డాక్టర్ బీయల్ఎన్‌రాజు అద్బుత ప్రతిభను కనబరచి అందరి ప్రశంసలు పొందారు. జూలై 5,6,7తేదిలలో శ్రీలంకలో జరిగిన ఇంటర్‌నేషనల్ మేజిక్ ఫెస్టివల్ హైదరాబాద్ నుంచి డాక్టర్ బీయల్ఎన్‌రాజు ఎంపికయ్యారు. దేశ,విదేశాల నుంచి ఎందరో ప్రతిబావంతులైన మేజిషియన్స్ పాల్గొన్న ఈ మేజిక్ ఫెస్టివల్స్‌లో తనదైన ప్రతిభను కనబరచిన రాజు ఇంటర్నేషనల్ మల్టిటాలెంటెడ్ మెజిషియన్‌గా రాణించారు. దీంతో పాటు విదేశీయులకు కూడా కొన్ని మేజిక్ మెళకువలను నేర్పించి వారి మనసులను గెలుచుకున్నారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగిన ఇంద్రజాల పోటీలలో తెలంగాణకు చెందిన డాక్టర్ బీయల్ఎన్‌రాజు హజరై ప్రతిభను ప్రదర్శించి ప్రతిభాపురస్కారం అందుకోవడంతో పాటు మేజిక్ కాంపిటీషన్‌కు న్యాయనిర్ణేతగా కూడా వ్యవహరించటంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : జగదీశ్వర్ గౌడ్



ఆర్టీసి కాలనీలో మొక్కలు నాటుతున్న శేరిలింగంపల్లి కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్,కార్పొరేటర్ పూజిత, అధికారులు

**శేరిలింగంపల్లి, జూలై 10 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి ఇంటికో మొక్కనాటాలని శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా హఫీజ్‌పేట్ డివిజన్ పరిదిలోని ఆర్టీసీ కాలనీలో శేరిలింగంపల్లి కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్,హఫీజ్‌పేట్ కార్పొరేటర్ పూజితలు,జోనల్ యూబీడీ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ.. మానవాళి మనుగడకు మొక్కలు ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటాలన్నారు. పచ్చని తెలంగాణరాష్ట్రాన్ని తయారు చేసుకునేందుకు ప్రతి పౌరుడు ప్రతిన బూనాలన్నారు. వనమహోత్సవంలో అందరిని భాగస్వాములను చేస్తు పచ్చని తెలంగాణ సృష్టించాలని సంకల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తలపెట్టిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్వరలోనే రూ.50లక్షల నిధులతో అభివృద్ధి పనులు

### -కార్పొరేటర్ పావనీ వినయకుమార్



పరిశీలిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, జూలై 10 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్‌లో త్వరలోనే రూ.50లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించబోతున్నట్లు స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏఈ అబ్దుల్‌సలామ్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ మహేష్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్‌తో కలిసి అశోక్‌నగర్-ఆర్టీసిక్రాస్‌రోడ్స్ వెళ్ళేదారిలో నూతనంగా ఏర్పాటు చేసే పైప్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో నూతన పైప్‌లైన్ వేయకపోవడం వల్ల వరదనీరు నిలిచిపోయి చాలా కాలంగా స్థానికులు ఇబ్బందులు పడ్డారని, వర్షాకాలంలో కచ్చానాలాలలోకి వరద నీరు వెళ్లకుండా రోడ్డుపై నిలిచిపోవడం వల్ల పైప్‌లైన్‌లు దెబ్బతిన్నాయని, పైప్‌లైన్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు నిధులు చేయించడం జరిగిందన్నారు. త్వరలోనే పనలు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో బిజెపి నేతలు శ్రీకాంత్, ఆకుల సురేందర్, నవీన్‌కుమార్, సాయికుమార్, ఆనంద్‌రావు, దోనేటి సత్యం, నీరజ్, స్థానికులు భూమయ్య, యేసు, రవీందర్‌రెడ్డి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే



విద్యుత్ అధికారుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద

**నిజాంపేట్, జూలై 10, ప్రభాతవార్త :** టిసిఎస్‌పిడిసిఎల్ ప్రధాన కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్య కేపీ వివేకానంద టిసిఎస్‌పిడిసిఎల్ డీసీఎల్ చైర్మన్ ముషారఫ్ అలీ ఫారుఖీ అలీని కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులోన్ల ఆటంకం కలిగిస్తున్న విద్యుత్ మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేసి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో అడ్డుగా ఉన్న విద్యుత్ వైర్లన్ల, ట్రాన్స్‌ఫ్రర్లు, పోల్స్ సిప్టింగ్ తరలింపు కోసం ఎల్‌సి అనుమతులివ్వాలని కోరారు. బాచుపల్లి, మల్లంపేట, బౌరంపేట మార్గంలో చేపడుతున్న హెచ్ఎండిఏ రోడ్డు విస్తరణ పనుల్లో ఆటంకంగా ఉన్న విద్యుత్ పోల్స్, వైర్లను తొలగించాలన్నారు.

## టిమ్స్ ఆసుపత్రి పనులు వేగంతం చేయాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్



బొల్లారం టిమ్స్ ఆసుపత్రి పనులను పర్యవేక్షిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

**కంటోన్మెంట్,జూలై 10 ప్రభాతవార్త:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు బొల్లారంలో కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న టిమ్స్ ఆసుపత్రి నిర్మాణం పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడంతో పాటు పనులను వేగంతం చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ ఇంజనీర్లకు ఎసూచించారు. బుధవారం కంటోన్మెంట్ 8వ వార్డు బొల్లారంలో కొనసాగుతున్న టిమ్స్ ఆసుపత్రి పనులను ఆయన ఇంజనీర్లతో కలిసిసి పర్యవేక్షించారు. ఆసుపత్రికి సంబంధించిన భవనాల్లో ఎన్ని బ్లాక్‌లు నిర్మిస్తున్నారని, ఏఏ బ్లాక్‌లు ఎక్కడెక్కడ ఉంటాయని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తుందన్నారు. ఆసుపత్రిలో 1000 నుంచి 1200 వందల పడకలకు ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని ఇంజనీర్లు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు, కాంగ్రెస్ నాయకులు నరిసింహ్మా, కన్నన్, నాగినేని సరిత తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ యాదవ్ సేవలు ఎనలేనివి : ఎమ్మెల్యే తలసాని



మోండా మార్కెట్‌లో శంకర్ యాదవ్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

**కంటోన్మెంట్,జూలై 10 ప్రభాతవార్త:**
మోండా మారెక్ట్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ వర్తకులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మోండా మారెక్ట్ ప్రధాన కార్యదర్శి మధు ఆధ్వర్యంలో శంకర్ యాదవ్ జ్ఞాపకార్థం బుధవారం మోండా మార్కెట్‌లో ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా శంకర్ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆకుల హరిక్రిష్ణ, నాగులు, అత్తెల్లి శ్రీనివాస్ గౌడ , శ్రీహరి, శ్రీనివాస్ గౌడ్,కిషోర్, లక్ష్మీపతి, శేఖర్,జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తే సహించేది లేదు : సిపిఎం

**కంటోన్మెంట్,జూలై 10 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసేందుకు కేంద్రంలో బిజెపి కుట్ర పన్నుతుందని సిపిఎం నేతలు ఎం.అజయ్ బాబు, ఆర్.మల్లేశ్‌లు ఆరోపించారు. బస్తీబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి ఆయాబస్తీలలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శంకర్, నర్సింగ్ యాదవ్, రాంచందర్, అశోక్, సిద్ధయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేత వద్దేపల్లి నర్సింగరావు జయంతి

**వివేకానందనగర్ కాలనీ, జూలై 10, ప్రభాతవార్త**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూ ఖనిజాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, దివంగత నేత స్వర్గీయ వద్దేపల్లి నార్సింగరావు 72వ జన్మదిన వేడుకలు బుధవారం కూకట్‌పల్లి, వివేకానందనగర్ కాలనీ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. వద్దేపల్లి నార్సింగరావు తనయుడు, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్సనపల్లి సూర్యారావుతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి కేకట్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సేవాభావంలో అత్యున్నత వ్యక్తి, పేద ప్రజల అభ్యున్నతి కోసం అనుక్షణం పాటుపడ్డ నాయకుడు వద్దేపల్లి నార్సింగరావు అని కూకట్‌పల్లి రాజకీయాల్లో తనదైన ముద్రవేశారని ఆయన సమాజానికి అందించిన సేవలు మరువలేనివని ఆయన భౌతికంగా లేకపోయినా ఆయన జ్ఞాపకాలు మనతోనే ఉన్నాయని అన్నారు.కార్యక్రమంలో వద్దేపల్లి నార్సింగరావు అభిమానులు, బీజేపీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసుల పాల్గొన్నారు.

### కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన మాదిగ హక్కుల సంఘం సభ్యులు



కొలన్ శ్రీనివాస్ రెడ్డిని ఆహ్వానిస్తున్న మాదిగ హక్కుల సంఘం సభ్యులు

**నిజాంపేట్, జూలై 10, ప్రభాతవార్త**

తెలంగాణ మాదిగ హక్కుల సంఘం వారు మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి జూలై 7 నుండి జూలై 20వ తేదీ వరకు జరగబోయే తెలంగాణ మాది హక్కుల దండోరా (టిఎంహెచ్‌డి)కు ముఖ్య అతిథిగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు మర్మముల మల్లేష్, రాష్ట్ర అధ్యక్షుడు మొండి కత్తి లింగన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండుకూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు కోచింగ్ సెంటర్లను ప్రభుత్వం కట్టడి చేయాలి

**హైదరాబాద్, జూలై 10 ప్రభాతవార్త:** పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు కోచింగ్ సెంటర్లను కట్టడి చేయాలని, నిరుద్యోగులు స్టడీ సర్కిల్స్‌ను వినియోగించుకోవాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర సూచించారు. ఈ మేరకు బుధవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేటు కోచింగ్ సెంటర్ల ఆగడాలు అధికమైనాయని, ఒక్కో సెంటర్లలో లెక్కకు మించి ఒకే గదిలో నిరుద్యోగులకు కోచింగ్ ఇస్తున్నారని ఆరోపించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగ అభ్యర్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, ఎన్నో ఏళ్ళ తరువాత ఉద్యోగ నోటిఫికేషన్‌ల కోసం ఎదురుచూసి పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులు చేదు అనుభవాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులు ప్రభుత్వ పరంగా ఉన్న స్టడీ సర్కిల్స్‌ను వినియోగించుకోవాలని, ఈ స్టడీ సర్కిల్స్‌లో ఉచితంగా మెటీరియల్స్‌ను పంపిణీ చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, నాయకులు లింగం రవి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఐఎస్‌టిలో మొక్కలు నాటే కార్యక్రమం

**హైదరాబాద్, జూలై 10 ప్రభాతవార్త:** 75వ వనమహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని బుధవారం బాగ్‌అంబర్‌పేటలోని ఎన్ఐఎస్‌టిలో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, స్థానిక కార్పొరేటర్ పద్మావెంకటరెడ్డి, అర్బన్ బయోడైవర్సిటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, డిప్యూటి డైరెక్టర్ రాజ్‌కుమార్ మేనేజర్ భాస్కర్, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న కాలేరు వెంకటేష్, పద్మావెంకటరెడ్డి తదితరులు

# మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

**- నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్**
**- రూ.4.29కోట్ల పనులకు ఆమోదం తెలిపిన కౌన్సిల్**

**నార్సింగి, జూలై 10 ప్రభాతవార్త :**
నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం నార్సింగి మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మౌళిక వసతుల కల్పన కోసం రూ.4.కోట్ల 29.లోల పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అనంతరం చైర్ పర్సన్ నాగపూర్ణ, వైస్ ఛైర్మన్ గోపాల విజయ్ బాబు మాట్లాడుతూ ఎక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారో తెలుసుకొని ఆ ఇబ్బందులను దూరం చేస్తున్నామన్నారు. అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడా వివక్ష చూపడం లేదన్నారు. సమావేశానికి హాజరైన సభ్యులందరి ఆమోదం మేరకు రూ.60లక్షలతో సీసీ రోడ్డు పనులు, రూ.20.లక్షలతో వైకుంట ధామం పనులు, రూ.కోటి 18లక్షలతో ప్రహరీ గోడ పనులు, రూ.15.లక్షలతో వన మహోత్సవ పనులు, రూ.10.లక్షలతో బోనాల పండుగ పనులు, రూ.25.లక్షలతో జంక్షన్ డెవలప్‌మెంట్ పనులు, రూ.50లక్షలు విద్యుత్ పరికరాల కొనుగోలు, పనులకు, రూ.30.లక్షలతో కమ్యూనిటీ హాల్ పనులు, రూ.కోటి ఇతర పనులకు కేటాయించడం జరిగిందని వివరించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఏ ప్రాంతంలో ఇబ్బందులున్నా వెంటనే స్థానిక కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లాలని, త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నార్సింగి మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్.

### శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు : సిఐ శంకర్

**కంటోన్మెంట్,జూలై 10 ప్రభాతవార్త:** నేరాల అదుపుకు శాంతి భద్రతల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటామని తుకారాంగేట్ ఇన్‌స్పెక్టర్ మాలతు శంకర్ తెలిపారు. తుకారాం గేట్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం అయన విలేకర్లతో మాటా ్లడుతూ ప్రజలు పోలీస్‌ల తో స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు. వచ్చే బోనాలు, మొహరం వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకో వాలన్నారు. సంఘ విద్రోహ శక్తులు అసాంఘీక కార్యకలా పాలకు పాల్పడితే తమకు వెంటనే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

### ప్రజా పాలనలో వినతిపత్రం అందజేసిన రాజు సాగర్

**అడ్డగుట్ట,జూలై 10 ప్రభాతవార్త:** అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అడ్డగుట్ట డివిజన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు గంట రాజు సాగర్ తెలిపారు. ప్రజా పాలనలో మంగళవారం అడ్డగుట్టలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి వార్డు ఇన్‌ఛార్జి సౌజన్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమురమ్మ, క్రిష్ణ, మంద ప్రభాకర్, లక్ష్మి యాదవ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కొలుకుల జగన్

**జగద్గిరిగుట్ట, జూలై 10, ప్రభాతవార్త**

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని కూనమాలక్ష్మీ నగర్‌లో దాదాపు 9 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను బుధవారం డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానని హామి ఇచ్చారు. ముఖ్యంగా యుజిడి, సీసీ రోడ్డు తదితర మౌలిక వసతుల కల్పన కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, గిరిబాబు, ఎర్ర లక్ష్మయ్య, మహంకాళి, దాసు, విట్టల్ ముదిరాజ్, గంగా సంతోష్, ప్రభాకర్, అంజయ్య, అధికారులు గజేంద్రబాబు, రవికుమార్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

### మోటారు మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలి : సురేష్‌రెడ్డి



అధికారులతో మాట్లాడుతున్న సురేష్‌రెడ్డి

**జీడిమెట్ల, జూలై 10, ప్రభాతవార్త**

సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోగల సూరారం కాలనీ, మైత్రీ నగర్, పాండుబస్తీ, సాయిబాబా నగర్, హమీదన బస్తీ తదితర బస్తీలలో మంజీరా నీరు రాక సుమారు 9 రోజులు అవుతున్నాదని స్థానిక బస్తీల నుండి మహిళలు, కమిటీ సభ్యులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన కార్పొరేటర్ అధికారులతో మాట్లాడి మంచినీటి సమస్య ఎందుకు వస్తుందని అడిగారు. మోటార్లు రిపేర్‌లో ఉన్నాయని సమాధానం ఇచ్చారు. త్వరితగతిన రిపేర్ చేసి నీటిని విడుదల చేయాలనీ తెలిపారు. ఈ విషయంపై మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి స్వయంగా వాణి కెమికల్ వద్ద గల రిజర్వాయర్‌కు వెళ్లి మోటారు రిపేర్ ఎలా జరుగుతుందని తెలుసుకున్నారు. అక్కడ ఉన్న ఏఈఎం, ఏఈలతో మాట్లాడి వెంటనే బస్తీలకు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, అధికారులు రాజేష్, అనేష, అమర్నాథ, స్థానిక నాయకులు విజయ్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

### కరెంటు సమస్యల పరిష్కారానికి కృషి : నరేందర్‌రెడ్డి



మణికొండ శివాలయం వద్ద నూతన ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు.

**నార్సింగి, జూలై 10 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని కరెంటు సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని వైస్ ఛైర్మన్ కె.నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని శివాలయం వద్ద నూతన ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కరెంటు సరఫరా తగ్గడం, డిమాండ్ పెరగడం వలన లోడ్ పెరిగిపోతుందన్నారు. లోడ్ పెరగడం వలన తరుచూ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఫీజులు ఎగిరిపోతున్నాయని తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కోసం విద్యుత్ శాఖ అధికారులను కలిసి నూతన ట్రాన్స్ ఫార్మర్‌ను మంజూరు చేయించామన్నారు. దీంతో కరెంటు సమస్య కొంత తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. మిగితా ప్రాంతాలలో కూడా నూతన ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని నరేందర్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ రాజేందర్ గౌడ్, కౌన్సిల్ వసంత్ చౌహాన్, నాయకులు నరేష్, రాఘవరెడ్డి, బీరప్ప, శ్రీరాములు, శ్రీనివాస్‌రెడ్డి, రవికాంత్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాజేష్, గంగాధర్, దేవేందర్, సత్యం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### డిబిపి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా రాజేంద్రరావు

**సైఫాబాద్, జూలై 10 ప్రభాతవార్త:** దళిత బహుజన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నక్కా రాజేంద్రరావు నియమితులైనారు. ఈ మేరకు బుధవారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయనకు పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వడ్లమూరి మాట్లాడుతూ హన్మకొండకు చెందిన నక్కా రాజేంద్రరావు సీనియర్ దళిత నాయకుడని, వివిధ సంఘాలలో కలిసి రాష్ట్రంలో చురకుగా పనిచేశారని, ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం వివిధ స్థాయిల్లో ఉద్యమం చేసి బాధితుల పక్షాన నిలబడినందుకు తమ పార్టీలో తగిన గుర్తింపు ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దళిత బహుజన జాతులకు పొలిటికల్ పవర్ సాధన కోసం డా.బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనా విధానంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టి సామాజిక వర్గ జీవన, ఆర్థికాభివృద్ధి కోసం, రాజ్యాంగ హక్కుల సాధన, రక్షణ కోసం రాజేంద్రరావు కృషి చేస్తారని ఆయన అశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆగస్టు నెలలో హన్మకొండ, వరంగల్ రూరల్ జిల్లాల పార్టీ సదస్సును పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని ఆయన రాజేంద్రరావుకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అన్నపూర్ణ, రాష్ట్ర అధ్యక్షుడు వేదవృత్, ప్రధాన కార్యదర్శి బీరం సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

**నార్సింగి, జూలై 10 ప్రభాతవార్త :** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు బుధవారం దుస్తులు, నూనెలు, సబ్బులు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ నాగపూర్ణ, వైస్ ఛైర్మన్ విజయ్ బాబు, కమీషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు శివారెడ్డి, ఉషారాణి, పత్తి శ్రీకాంత్, గోపాల సునీత గణేష్, స్రవంతి కిరణ్, అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొని కార్మికుల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల శ్రమ వల్లనే రోడ్లు, డ్రైనేజీ కాలువలు పరిశుభ్రంగా ఉంటున్నాయన్నారు. వారు ఒక వారం రోజులు పనులు చేయకుండా రోడ్లు అన్నీ చెత్తతో నిండి దుర్వాసనను వెదలజల్లుతాయన్నారు. వర్షాకాలంలో అంటు వ్యాధుల వ్యాప్తి జరుగకుండా పారిశుధ్య కార్మికులు పడుతున్న శ్రమ ప్రసంశనీయమైందన్నారు. కార్మికుల సంక్షేమానికి మున్సిపల్ తరపున ఎల్లప్పుడు ముందుంటామన్నారు.

### మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**-డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి**



మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

**తార్నాక, జూలై 10 ప్రభాతవార్త:** మత్తు పదార్థాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో జామై ఉస్మానియా ప్రభుత్వ పాఠశాలలో డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం....సమాజాన్ని మేలుకొలుపుదా అనే అంశంపై ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని డిప్యూటీ మేయర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబీషన్‌ను డిప్యూటీ మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి మాట్లాడుతూ మత్తుపదార్థాలకు బానిసై భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. మంచి మార్గంలో నడిచి క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. డ్రగ్స్ భూతాన్ని అందరం తరిమికొడదామన్నారు.దేశ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించవలసిన యువకులు డ్రగ్స్‌కు బానిసై జీవితాలను అంధకారంలోకి నెట్టి వేసుకుంటున్నారని పేర్కొన్నారు. డ్రగ్స్‌తో విచక్షణ కోల్పోతారని పేర్కొన్నారు. నేడు స్కూల్ పిల్లల దగ్గర నుంచి సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల వరకు టార్గెట్ చేసుకొని చాపకింద నీరులా డ్రాగ్స్ మాఫియా నడువడం ఆందోళన కల్గిస్తుందన్నారు. పిల్లల ప్రవర్తనను ఇంట్లో తల్లితండ్రులు టీచర్లు గ్రహిస్తుండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్.మధుసూధన్, మారన్న, డి.మహరాజ్, ఉపాధ్యక్షులు ఎస్.జనార్ధన్, టీచర్లు శ్రీనివాస్ రెడ్డి, జి.రమేష్, కె.రాములు పాల్గొన్నారు.

### వాటర్ అగిన ప్రాంతాల్లో ట్రాఫిక్ తలెత్తకుండా చర్యలు

**- ఎంఏయూడి ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్**



వాటర్‌లాగిన్ పాయింట్లను పరిశీలిస్తున్న దానకిశోర్, జీహెచ్ఎంసి ఆర్‌అండ్‌బి అధికారులు

**హైదరాబాద్,జూలై 10,ప్రభాతవార్త:**
వర్షాకాలంలో వాటర్ లాగిన్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలమేరకు ఎంఏయూడి ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ బుధవారం ఖైరతాబాద్ జంక్షన్, రాజ్‌భవన్‌రోడ్‌లోని లేక్‌వ్యూ గెస్ట్ హౌజ్, సోమాజిగూడ ఆర్టీఏ ఆఫీసు ప్రాంతాలను సందర్శించారు. ఈప్రాంతాల్లో 10లక్షల లీటర్ల సామర్థ్యం గల సంపులను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే నగరంలో గుర్తించి 140 నీళ్లు నిలిచే ప్రాంతాల్లో సంపులు సైతం నిర్మించడానికి తగిన స్థలాన్ని గుర్తించాలని జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఖైరతాబాద్ జోన్, జూబ్లీ హిల్స్ సర్కిళ్లలో రూ.20కోట్లతో మొత్తం 11ప్రాంతాల్లో 10లక్షల లీటర్ల సామర్థ్యం గల సంపులను నిర్మిస్తామన్నారు. వర్షం కురిసే సమయంలో ఆసంపుల్లోని నీటిని సేకరించి అనంతరం సమీపంలోని నాలాల్లో పంపింగ్ చేసేలా ఏర్పాట్లు చేస్తారని తెలిపారు. ఇదే విషయాన్ని జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్లు, ఎస్ఈలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిహెచ్ఎంసి, ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు**

**చిక్కడపల్లి, జూలై 10 ప్రభాతవార్త:**
రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం ఆర్టీసి క్రాస్‌రోడ్స్‌లోని అంజయ్య భవన్ కార్మిక శాఖ కార్యాలయంలో ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సమక్షంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌గా ఐఎన్‌టియుసి జాతీయ కార్యదర్శి బి.జనక్‌ప్రసాద్ పదవీ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ప్రసాద్‌ను మంత్రి శ్రీధర్‌బాబు ఘనంగా సత్కరించి ప్రసంగించారు. కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి కష్టనష్టాలు తెలిసిన నాయకునికి ఈ పదవి దక్కడం ఎంతో సంతోషకరంగా ఉందని, కార్మికులకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ, ప్రభుత్వానికి మంచి పేరుతో కార్మికుల మేలు చేసే విధంగా పనిచేయాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకులు సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో నూతనంగా నియమితులైన వివిధ కార్పొరేషన్‌ల చైర్మన్‌లకు ఆయన శుభాకాంక్షలు తెలిఏపారు. చైర్మన్ బి.జనక్‌ప్రసాద్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా కార్మికులు బిఆర్ఎస్ ప్రభుత్వహయాంలో తీవ్ర మూనసిక క్షోభను అనుభవించారన్నారు. వారి అభ్యున్నతికి కృషి చేసిన నాయకుడే కరువయ్యారన్నారు. పదేళ్ళుగా కార్మికుల వేతనాలు పెరగలేదని, తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ పదవి కేటాయించడం సంతోషకరంగా ఉందన్నారు. కార్మికుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని, కార్మికులకు కనీస వేతనాలు మంజూరయ్యే విధంగా కృషి చేస్తానన్నారు. అసంఘటితరంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీఇచ్చారు. కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, కార్మిక శాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య, అధికారులు శ్యామ్‌సుందర్ జాజు, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి.చంద్రశేఖర్, రాష్ట్రనేతలు వి.భాస్కర్‌రెడ్డి, బి.వెంకటేశ్వరరెడ్డి, పి.జనార్ధనరెడ్డి, ఎస్.నరసింహారెడ్డి, సి.త్యాగరాజన్, కె.సమ్మయ్య, ధర్మపురి, వికాస్‌యాదవ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్‌ప్రసాద్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, కార్మిక శాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య తదితరులు

# కూకట్‌పల్లిలో బిజెపికి బలమైన నాయకులు కార్యకర్తలు ఉన్నారు

**-నాయకుల,కార్యకర్తల కృషివల్లే బిజెపికి భారీ మెజార్టీ : ఎంపి ఈటల రాజేందర్**

**కెపిహెచ్‌బి కాలనీ, జూలై 10, ప్రభాతవార్త**
కూకట్‌పల్లిలో బీజేపీకి బలమైన నాయకులు కార్యకర్తలు ఉన్నారని వారి కృషివల్లే కూకట్‌పల్లిలో పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి భారీ మెజార్టీ లభించిందని పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూకట్‌పల్లి నియోజకవర్గం నుండి పార్టీ విజయంలో కీలకపాత్ర వహించిన పోలింగ్ బూత్ అధ్యక్షులకు కూకట్‌పల్లిలోని ఎన్‌కేఎన్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వర రావుతో కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎస్.మల్లారెడ్డి కూకట్‌పల్లి అసెంబ్లీ ఇంచార్జీ మాధవరం కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్‌రావు, అసెంబ్లీన కన్వీనర్ శ్రీకర్‌రావు, మూసాపేట డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, నియోజకవర్గంలోని కంటెస్టెంట్ కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ తన విజయంలో కీలకపాత్ర పోషించిన కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రజలందరికీ ముఖ్యంగా బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు రుణపడి ఉంటానని అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధి విషయంలో తనవంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. అనంతరం వద్దేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ అహర్నిశలు పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను పార్టీ ఖచ్చితంగా గుర్తు పెట్టుకుంటుందని వారికి తగిని గుర్తింపునిస్తుందని అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి 25వేల మెజార్టీ రావడంలో క్రియాశీలకంగా పనిచేసిన భూత్ అధ్యక్షులను, డివిజన్ అధ్యక్షులను ఎంపీ ఈటెల రాజేందర్ చేతులమీదుగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఈటెల రాజేందర్

### భారతీయ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించేవి నృత్యాంశాలే



కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించిన కళాకారులను సత్కరిస్తున్న పూర్వ ఎమ్మెల్సీ రామచంద్రరావు

**చిక్కడపల్లి, జూలై 10 ప్రభాతవార్త:**
భారతీయ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించేవి ఇటువంటి నృత్యాంశాలేనని పూర్వ శాసనమండలి సభ్యుడు, సుప్రీం కోర్టు న్యాయవాది ఎన్.రామచంద్రరావు అన్నారు. శ్రీ ఆకాంక్ష చారటబుల్ ట్రస్ట్ అధినేత్రి పాలపర్తి సంధ్యారాణి, నల్లకుంట శృంగేరి శంకరమఠంలో శ్రీశృంగేరి శంకరమఠం సౌజన్యంతో వాణి నృత్యనికేతన్, నింది కళాక్షేత్ర సంయుక్త ఆధ్వర్యంలో 'నందిని నంది చే కూచిపూడి నృత్య' ప్రదర్శన జరిగింది. ముఖ్యఅతిదిగా హాజరైన ఎన్.రామచంద్రరావు కార్యక్రమానికి ప్రారంభించి ప్రసంగించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ దేశాల్లో స్థిరపడిన వారు కూడా మన సంస్కృతిని, సంగీతం, నృత్యాలను ప్రోత్సహిస్తూ ఎంతో వైభవోపేతంగా మన సంస్కృతిని పరిఢవిల్లుతోందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మన సంస్కృతిని కాపాడుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మానస ఆర్ట్స్ అధినేత, ప్రముఖ కవి రఘుశ్రీ, కర్ణాటక బ్యాంక్ మేనేజర్, కవి, రచయిత మాడుగుల నాగ గురునాథ శర్మ, యూరోకిడ్స్ ప్రిన్సిపాల్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.


**వార్త CLASSIFIEDS వార్త**

**CHANGE OF NAME**

★ I, Farheen W/o Shaikh Khalil 29 yrs old residing at Hyderabad, have changed my name to Farheen Khalil Shaikh W/o Khalil Mohd Gouse Shaikh vide affidavit dated (8/7/2024) Sworn before notary K. Satyanarayana Hyderabad. (Ro.No.14563)

★ I, Khalil Mohd Gouse Shaikh S/o Mohd Gouse Shaikh 36 yrs old residing at Hyderabad, have changed my Son name From Shaikh Khalid S/O Shaikh Khalil (& Mother) Farheen to Khalid Khalil Shaikh S/o Khalil Mohd Gouse Shaikh (& Mother) Farheen Khalil Shaikh vide affidavit dated (8/7/2024) Sworn before notary K. Satyanarayana Hyderabad. (Ro.No.14686)

★ I, Khalil Mohd Gouse Shaikh S/o Mohd Gouse Shaikh 36yrs old residing at Hyderabad, have changed my Son name From Abdul Rahman S/o Shaikh Khalil (& Mother) Farheen to Abdul Rahman Khalil Shaikh S/o Khalil Mohd Gouse Shaikh (& Mother) Farheen Khalil Shaikh vide affidavit dated (8/7/2024) Sworn before notary K. Satyanarayana Hyderabad. (Ro.No.14696)

**LOSS OF PASSPORT**

★ I, Fahad Khalfan Malallah Khalfan S/o. Khalfan Malallah Khalfan R/o. H.No. 1-6-922/4, Musheerabad EK Minar Masjid While I am doing Shopping I lost my Passport Bearing No.33564749. If anyone found Cont: 8143671064.

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

తెలంగాణ ప్రభుత్వం
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ** GHMC
నిట్ నం. 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు నం.04/SE(H)/GHMC/2024-25/Recall, తేది: 09.07.2024
పనిపేరు: మరమ్మతు పనులు. అంచనా మొత్తం (రూ.లక్షల్లో) : 179.24. మొత్తం 03 పనులు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు సమయం : ప్రారంభ తేది: 11.07.2024 సా.4.00గం. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 22.07.2024 మ.3.30గం. అధికారి పేరు మరియు చిరునామా సెల్ నెం.: సూపరింటెండింగ్ ఇంజనీర్ (హౌసింగ్) కార్యాలయం, GHMC, 2వ అంతస్తు, మున్సిపల్ బిల్డింగ్, హరిహర కళాభవనం, సికింద్రాబాద్-500003. ఏదైనా వివరాలకు సంప్రదించండి: శ్రీ ఆర్.శ్రవణ్‌కుమార్, DY.EE(H) GHMC, సెల్‌నెం: 9000115395, ఇ-మెయిల్ id:se12bhkhousing@gmail.com. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
DIPR.No.1693-PP/CL/Advt/1/2024-25 తేదీ:10.07.2024 సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ (హౌసింగ్), GHMC.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: L.B.NAGAR**
**O.S.No. 337 of 2024**
Between:
**Smt. Nagam Vijaya (Died per LRs) & Ors.** ...Plaintiffs
AND
**The Tahasildar & Anr.** ...Defendants
To,
**All Conerned**
Take Notice that Plaintiffs have filed the above suit seeking to declare them as Legal Heir of Late. Nagam Jeevan. who died on 05.10.2010. If anybody has any objections. To declare Plaintiffs herein as the successors of Late. Nagam Jeevan and to his property, may appear on 16.07.2024 at 10.30 am personally or through counsel before Hon'ble Prl. Junior Civil Judge, Medchal-Malkajgiri District:: At L.B.Nagar. In default of the same, the matter will be heard and determined in your absence, in accordance with law.
**SCHEDULE OF PROPERTY**
All that the House No.2-3-606/2/A/2, Southern Part on Plot No.2 Southern Part, admeasuring 93 Sq.Yds, or 77.74 Sq.Mtrs, out of 180 Sq.Yds, situated at Sairam Nagar Colony, Nagole Village, Uppal Mandal, Medchal-Malkajgiri District bounded by: NORTH: House No. 2-3-606/2/A/2, Northern Part on Plot No.2 Northern Part, SOUTH: Plot No.1, EAST: Neighbour's Plot belongs to Surender Reddy & Others, WEST: 25' Wide Road.
(BY THE ORDER OF THE COURT)
**Sd/- M/s. D. UTTEJ GOUD, G. AKHIL**
**Advocates**
#H.No.16-11-410/1, Eternal HK Heights, Flat No.102, Moosarambagh, Hyderaabad-500036.

**IN THE COURT OF THE HON'BLE XI ADDL CHIEF JUDGE CITY CIVIL COURT: AT: HYDERABAD**
**OS No. 186 OF 2019**
Between:
**M/s. ELPIS Health Point** ...Plaintiff
AND
**Boiviz Technologies Pvt Ltd & others** ...Defendants
To,
**1. Bioviz Technologies Pvt Ltd.** a company registered under the companies Act, 1956, Office at 8-2-277/46, Plot No.46, UBI Colony, Road No.3, Banjara hills, Hyderabad-500034. Represented by Executive Director Hemanth Kumar Polavaram.
**2. Met Therapeutics Pvt Ltd.** a company registered under the companies Act, 1956, Office at 8-2-277 /46, Plot No.46, UBI Colony, Road No.3, Banjara hills, Hyderabad-500034. Represented by Director G .Mohan Krishna
**3. Hemanth Kumar Polavaram** R/o. 2-1-305/1,Plot No. 105, Mamatha Nagar, Nagole, Hayathnagar, KV Ranga Reddy, Hyderabad-500068
**4. G.Mohan Krishna,** S/o. Not Known to Plaintiff, Age: 40 Years, Occ:Bussiness, R/o. Flat No. 1004, 10th Floor, Manjeera Trinity Homes, KPHB, Behind Manjeera Mall, Kukatpally, Hyderabad-500072.
**5. Mohd. Nanne Khaja,** S/o. Not Known to the plaintiff, Age: Major, Occ: Business, Flat No.402, H.No. 16-2-738, Anjanadri Apts, Andhra Bank Colony, Asmanghat, Malakpet, Hyderabad-500036.
Take notice that the Plaintiff M/s. ELPIS Health Point,Rep.by partner Mahesh Kumar Butta, filed the suit and the above OS No.186 of 2019 is coming for your notice and Written statement. The above OS is posted on **19.07.2024 at 10.30 A.M.** for your appearance before the Hon'ble Court, failing which matter will be heard and decided in your absence.
Given under the hand and seal of this Court on this the 09th day of April, 2024.
(By order of the Court)
**Sd/- (MOHAN RAO)**
**Advocate**
**Rao & Co. Lawyers**
3-6-442/A, Street No.5, Himayat Nagar, Hyderabad-500 029.

**బహిరంగ ప్రకటన**
సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా 1) శ్రీ అనిల్ లోదారియా S/o. శ్రీ శాంతిలాల్ పటేల్ (E పట్టేదార్ పాస్‌బుక్-కం-టైటిల్ డీడ్ నం. T05220205993, ఖాతా నం.61058) R/o. రామచంద్రాపురం, సంగారెడ్డి, తెలంగాణ, సర్వే నం.1810 పార్ట్ (ఎక.1-1350 గుంటలు), సర్వే నం.1811 (ఎక.2.04 గుం॥), సర్వే నం.1812 పార్ట్ (ఎక.0-30 గుం॥) సర్వే నం.1813 పార్ట్ (ఎక.2-08 గుం॥) సర్వే నం.1815 పార్ట్ (ఎక.0-34 గుం॥) సర్వే నం.1816 పార్ట్ (ఎక.0-36 గుం॥) సర్వే నం.1817 పార్ట్ (ఎక.1-13 గుం॥) మరియు సర్వే నం.1818 పార్ట్ (ఎక.0-1450 గుం॥) మొత్తం విస్తీర్ణం ఎక.9-33 గుంటలు వ్యవసాయ భూమి యొక్క సంపూర్ణ యజమాని మరియు స్వాధీనకర్త మరియు 2) శ్రీ ఎందిరపాటి రాఘవ రెడ్డి S/o. E. రామ్‌రెడ్డి (E పట్టేదార్ పాస్‌బుక్-కం-టైటిల్ డీడ్ నం. T05220207355, ఖాతా నం.62337) R/o. రెడ్డి కాలనీ, చేవెళ్ల, రంగారెడ్డి జిల్లా, సర్వే నం.1818A (ఎక.0-16 గుంటలు) గ్రాండ్ టోటల్ ఎకరాలు 10-09 గుం॥ ఇవన్నీ రంగారెడ్డి జిల్లా షాబాద్ గ్రామం మరియు మండలం వద్ద ఉన్నవి అన్నీ సరిహద్దులు ఉత్తరం: సర్వే నం.1810 పార్ట్, 1812 పార్ట్, 1817 పార్ట్ మరియు 1818 పార్ట్‌లలోని భూమి, దక్షిణం: 1814 పార్ట్, 1847 పార్ట్, 1848 పార్ట్, 1813 పార్ట్ మరియు 1808 పార్ట్, తూర్పు: రోడ్ ఆ తర్వాత సర్వే నం.1815 పార్ట్ మరియు 1818 పార్ట్ మరియు పడమర: సర్వే నం.1809 వ్యవసాయ భూముల యొక్క సంపూర్ణ యజమాని స్వాధీనకర్తగా సదరు ఆస్తులను మా క్లైంట్స్‌కు సంపూర్ణ విక్రయానికి ఒప్పందం కుదుర్చుకున్నారు.
ఏ వ్యక్తి(లు) ఆర్థిక సంస్థ(లు) వగైరాలకు సదరు ఆస్తి లేదా దాని పార్ట్‌పై ఏ విధమైన హక్కు, టైటిల్ మరియు ఏ స్వభావానికి చెందినవైనా క్లైమ్ ఉన్నట్లయితే ఈ దిగువ సంతకందారున్ని ఇప్పటి తేదీ నుండి పది రోజులలోపుగా అతడు/ఆమె/వారి క్లైమ్‌లు అన్నీ సపోర్టు డాక్యుమెంట్‌లతో దిగువ సంతకందారున్ని సంప్రదించవలెను. విఫలమైతే మా క్లైంట్లు మిగిలిన తదుపరి విక్రయ వ్యవహారాలను పూర్తి చేసుకోవడానికి ఉపక్రమిస్తారని ఇందుమూలముగా తెలియ జేయడమైనది. మరియు తర్వాత చూపించే ఏ అభ్యంతరాలైనా ఉద్దేశాలు మరియు ప్రయోజనాలు అన్నీ రద్దు అయినట్లు పరిగణింపబడతాయి.
**సురేష్ ఉపాధ్యాయ,** B.Com. LL.B.
**న్యాయవాది**
1-1-651/8-12, 2వ అంతస్తు, గాంధీనగర్, హైదరాబాద్-500080.
మొబైల్ నం.9441256464, 7013424496

## దివ్యాంగుల మేనిఫెస్టోను అమలు చేస్తాం



ఛైర్మన్ వీరయ్యను అభినందిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్ తదితరులు

**మలక్‌పేట, జూలై 10 ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులకోసం ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను అమలు చేస్తామని రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ ఛైర్మన్ ముత్తినేని వీరయ్య పేర్కొన్నారు. మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వికలాంగుల సహకార సంస్థ ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమానికి మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క, ఎమ్మెల్సీలు తీన్మార్ మల్లన్న, బల్మూరు వెంకట్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రియాజ్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ, మలక్‌పేట కాంగ్రెస్ కమిటీ ఇంఛార్జీ షేక్ అక్బర్ తదితరులు హాజరై ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన వీరయ్యకు అభినందనలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల ఎన్నో పోరాటాలు చేసానని వాటి కృషి ఫలితం కారణంగానే ఈ ఛైర్మన్ పదవి లభించిందని తనను నియమించిన సిఎం రేవంత్‌రెడ్డి తదితరులు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగులకు ఎళ్లవేళలా అందుబాటులో వారి సంక్షేమంకోసం పాటుపడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి శైలజ, జిఎం ప్రభంజనరావు, ఎడి రాజేందర్, నాయకులు బాబు శ్రీనివాస్, గంట్ల కృష్ణ, జాఫర్, చౌకి రవికుమార్, మదన్‌బాబు తదితరలు పాల్గొన్నారు.

## రెడ్డి స్మశాన వాటిక పెండింగ్ పనులను చేపట్టాలని జోనల్ కమిషనర్‌కు వినతి




జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పోరేటర్ శాంతిశేఖర్

**నాచారం, జూలై 10 ప్రభాతవార్త :** నాచారం రెడ్డి స్మశాన వాటికలో పెండింగ్ పనులను పూర్తి చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న వివిధ పనులకు నిధులను కేటాయించాలని కోరుతూ బుధవారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ జోనల్ కమిషనర్ కేశవ్‌పాటిల్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. భవానినగర్‌లో నిర్మాణంలో ఉన్న వార్డుకార్యాలయం అదనపు అంతస్తు కోసం రూ. 17 లక్షల నిధులను కేటాయించాలని, స్ట్రీట్ నెం.5లో ఖాళీగా ఉన్న స్థలంలో మహిళా భవన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, బాబానగర్‌లోగల రెడ్డి స్మశాన వాటికలో ఇదివరకే సుమారు. 15 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని మిగితా అభివృద్ధి కోసం రూ. 30 లక్షల నిధులను మంజూరు చేయించాలని కార్పొరేటర్ జెడ్‌సిని కోరారు.

## కాలేయ సమస్యకు అరుదైన శస్త్ర చికిత్స



వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ అరుణ్

**ఎల్.బి.నగర్, జూలై 10 ప్రభాతవార్త:** కాలేయ సమస్యతో బాధపడుతున్న ఓ వ్యక్తికి వైద్యులు అరుదైన శస్త్రచికిత్స చేసి విజయం సాధించారు. ఆర్కేపురం డివిజన్ అలకాపురిలోని నక్షత్ర ఆస్పత్రి వైద్యుల ఆధ్వర్యంలో అత్యంత అరుదైన, క్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతం చేసినట్లు డాక్టర్ కానాల అరుణ్ తెలిపారు. ఆసుపత్రిలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో శస్త్రచికిత్సకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. రామంతపూర్‌కి చెందిన బాలనారాయణ(45) అనే వ్యక్తి కాలేయ సమస్యతో కొన్ని నెలలుగా బాధపడుతున్నాడు. చాలా ఆసుపత్రులలో తిరిగి అక్కడ డయాగ్నోస్ కాకపోవడంతో నక్షత్ర ఆస్పత్రి వైద్యులను ఆశ్రయించాడు. ఆసుపత్రిలోని అనుభవజ్ఞులైన వైద్య బృందం పరీక్షలు నిర్వహించి, అధునాతన రోగనిర్ధారణ పద్ధతులతో బిలియోప్లూరల్ క్యాటేనియస్ ఫిస్టులా, ఎంఫైమాగా డయాగ్నోస్ చేసి దీనికి ఒక క్లిష్టమైన శస్త్రచికిత్స చేయాలని నిర్ధారించారు. పేషంట్ కుటుంబీకుల అంగీకరించడంతో థోరాసిక్, లంగ్‌సర్జన్ డాక్టర్ కానాల అరుణ్, జనరల్‌సర్జన్ డాక్టర్ ప్రవీణ్ ధీరవత్, అనస్తీషియా డాక్టర్ సుధాకర్ పాల్గొని థోరాకోటమీ, ఊపిరితిత్తుల డెకార్టికేషన్, ఫిస్టులెక్టమీ, డయాఫ్రగ్‌మాటిక్ రిపేర్, థోరాసిక్ లావేజ్, ఐసిడీ ఇన్సర్షన్‌తో శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు.

## ఉప్పల్ చౌరస్తాలో సిఐటియు నేతల నిరసన

**ఉప్పల్, జూలై 10 ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా కార్మికుల డిమాండ్స్ డే పాటించాలని సిఐటియు అఖిలభారత కమిటీ నిర్ణయించింది. పిలుపులో భాగంగా ఉప్పల్ రింగ్‌రోడ్డులో నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు సర్కిల్ కార్యదర్శి జే.వెంకన్న మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చిందని, గత పది సంవత్సరాల కాలంలో సాగించిన సంస్కరణలు, ప్రైవేటీకరణ, కార్మిక వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తుందని పేర్కొన్నారు. 4 లేబర్ కోర్టును అమలు చేస్తామని బొగ్గు బ్లాక్‌ల వేలానికి పూనుకుంది. ఈపీఎఫ్ సకాలంలో చెల్లించని యజమాన్యాలకు విధించే జరినామాను భారీగా తగ్గించి కార్పొరేట్ మతోన్మాదులకు లాభాలు కట్టబెట్టేందుకు పూనుకుంది కార్మిక హక్కులను కాపాడేందుకు కార్మికులందరూ ఐక్యంగా పోరాటాలు చేయాలని వారు తెలిపారు.

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి జడ్‌సికి వినతి : కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి



కమిషనర్ ఆమ్రపాలికి వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి

**వనస్థలిపురం, జూలై 10 ప్రభాతవార్త :** వనస్థలిపురం డివిజన్‌లోని పలు కాలనీల అభివృద్ధితోపాటు, స్ట్రీట్‌లైట్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ పైప్ లైన్లతోపాటు నాలా సమస్యలకు నిధులు కేటాయించాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆమ్రపాలిని డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి కలసి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో కాలనీలలో నీరు నిలువకుండా డ్రైనేజీలను మెరుగుర్చాలని, రోడ్లు, వీధి దీపాలు మెరుగుచర్చాలని అందుకు కావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల అధ్యక్షులు మోహన్‌రెడ్డి, హరిందర్‌రెడ్డి, నవీన్, యాదవ్‌రెడ్డితోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# దావూద్‌ఖాన్‌గూడ ఖాళీ ప్రభుత్వ భూమిలో ప్లాట్లు చేసి దళితులకు ఇళ్లు నిర్మించి ఇస్తాం : కెఎల్ఆర్

**సరూర్‌నగర్, జూలై 10 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ దావూద్‌ఖాన్‌గూడ సర్వే నెంబర్ 2లో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని తరతరాలుగా ఇక్కడ వ్యవసాయం చేసుకొని జీవనోపాధి పొందిన స్థానిక ఇళ్లు లేని దళిత కుటుంబాలకే ప్లాట్లు చేసి అందులో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి వెల్లడించారు. బుధవారం ఆయన బడంగ్‌పేట్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, టిపిసిసి కార్యదర్శి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే యెల్మేటి అమరేందర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి, సీనియర్ దళిత నేత పుట్టగళ్ళ జగన్ తదితరులతో కలిసి దళిత కుటుంబాలు దున్నుకున్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా భూబాధితుల పక్ష దళిత నాయకుడు గుడ్ల శ్రీనివాస్ తమకు జరిగిన అన్యాయాన్ని కెఎల్ఆర్ కు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ భూమిలో వ్యవసాయం చేసుకోవడానికి పేదలైన చిత్రం దళిత కుటుంబాలకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అస్సైన్డ్ ఇచ్చిందని తెలిపారు. అయితే గత ప్రభుత్వంలో వారిని అన్యాయంగా తొలగించారని ఆయన అన్నారు. కాగా భూముల కోసం వారు చేస్తున్న నిరాహార దీక్షలను తాను ఈ నియోజకవర్గానికి వచ్చిన తర్వాత గమనించి వారికి న్యాయం చేయాలని నిర్ణయించామని ఆయన వెల్లడించారు. అయితే గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో దళితులు సాగు చేసిన భూములను వారికే ఇవ్వాలనీ అందులో ఇళ్ళు లేని వారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలని మ్యానిఫెస్టోలో పెట్టిందని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో



భూబాధిత దళితులతో మాట్లాడుతున్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

ఇక్కడి భూమి వారి చేజారిపోకుండా ఉండేందుకు ప్రొటెక్ట్ చేసుకునేందుకు తానే వారిని దున్నుకోమని చెప్పినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ భూమిలో తమ కంపెనీ తరపున సర్వే చేయించి లేఔట్ చేశామనీ ఇళ్లు లేని వారిని వెరిఫై చేయడం జరిగిందని ఆయన వివరించారు. దావూద్‌ఖాన్‌గూడ ఖాళీ భూమి ముమ్మాటికీ దళితులైన చిత్రం కుటుంబీలకే చెందేటట్లు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, గట్టు బాలకృష్ణ, అమృతా నాయుడు, అనిత, పద్మ, అరుణ, శ్రీరాములుతోపాటు భూబాధిత కుటుంబాలకు చెందిన కర్రె రమేష్, ముత్యాలు, ఉమాకాంత్, సురేష్, గుడ్ల రాములు, మహేందర్, రొడ్డ ధన్‌రాజ్, యాదయ్య, పుట్టగళ్ళ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

**హయత్‌నగర్, జూలై 10 ప్రభాతవార్త :** విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని సమాజంలో ఉన్నత స్థానాలకు చేరాలని మెగాసిటీ హైస్కూల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన ఇన్‌వెస్టిట్యూర్ సెర్మనీ కార్యక్రమంలో స్టూడెంట్ పుపిల్స్ ఎలక్షన్లలో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బ్యాడ్జెస్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగాలను ఎంచుకుని వాటిలో మెరుగైన ప్రతిభను కనబరిచి లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల అసిస్టెంట్ డైరెక్టర్ స్వాతి, ప్రిన్సిపల్ సంకోజు వాసు, వైస్ ప్రిన్సిపల్ ఎన్.స్వాతి పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గం ఎన్నిక

**హయత్‌నగర్, ప్రభాతవార్త :** ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా అబ్దుల్లాపూర్‌మెట్ మండలానికి చెందిన అజ్మీర్ హరిసింగ్‌నాయక్, ఆమనగంటి వెంకన్న(ఆర్టీసీ), దాసరి ప్రసాద్ (భవన నిర్మాణ కార్మిక సంఘం), నర్సింహ (ఆటో), జిల్లా కౌన్సిల్ సభ్యులుగా వేముల శ్రీనివాససాగర్, ఏటూరి ఈశ్వర్, దవుల రాములు ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ఏఐటీయూసీ జిల్లా నిర్మాణ కౌన్సిల్ మహాసభలో ఈమేరకు వారి ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

## బోనాల పండుగ సందర్భంగా రహదారుల మరమ్మతులు : మేయర్ పారిజాత



రహదారులను పరిశీస్తున్న మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, జూలై 10 ప్రభాతవార్త:** రానున్న బోనాల పండుగ సందర్భంగా బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలో రోడ్ల మరమ్మతులు చేయిస్తామని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తెలిపారు. కార్పొరేషన్‌లో తొలి బోనాల పండుగ జరుగనున్న 19వ డివిజన్‌లోని ఈదమ్మ, ఎల్లమ్మ దేవాలయాలను అదే విధంగా ఆలయ పరిసరాల రోడ్లను ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రహదారుల మరమ్మతు పనులు, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఇ జ్యోతిరెడ్డి, ఎఇఇ బిక్కూ నాయక్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ వి.యాదగిరి, స్థానిక కార్పొరేటర్ రామోజీ అమిత శ్రీశైలంచారి, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

**నాదర్‌గుల్‌లో బిటి పనుల పరిశీలన...** కాగా నాదర్‌గుల్‌లో జరుగుతున్న బిటి రోడ్డు ప్యాచ్ వర్క్‌ను బుధవారం మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె సదరు పనులను పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట శ్రీధర్‌రెడ్డి, గూడెపు ఇంద్రసేన, నాయకులు పెత్తుల్ల అందన్‌రెడ్డి, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి : దర్పల్లి



కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

**సైదాబాద్, జూలై 10 ప్రభాతవార్త :** సమస్యలపరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. అల్తాఫ్‌నగర్, శ్రీనివాస కాలనీలో రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరంన ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో తగిన నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. కాలనీలలోని సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చి వాటి సత్వర పరిష్కారానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్‌రెడ్డి, జంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, మహేందర్, కిరణ్ యాదవ్, సురేష్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## సీవరేజ్ పనుల పేరుతో జలమండలి అధికారుల స్కామ్‌లు : కొప్పుల ధ్వజం




స్కూల్ వద్ద డ్రైనేజీను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొప్పుల తదితరులు

**మన్సూరాబాద్, జూలై 10 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్‌లో కొందరు జలమండలి అధికారులు డ్రైనేజీలపేరుతో భారీస్కామ్‌లకు తెరలేపుతున్నారని, ముడుపులు ఇవ్వని వారిపై కక్ష సాధింపులకు గురి చేస్తున్నారని వాటిని మానుకోవాలని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి హెచ్చరించారు. ఎల్బీనగర్‌లోని బాలాజీనగర్‌కాలనీ జాన్సన్ గ్రామర్ స్కూల్ యాజమాన్యం డ్రైనేజ్ అనుమతులు సరిగా లేవని అదేవిధంగా టిన్ నంబర్ లేకుండా అక్రమంగా డ్రైనేజ్ కలిపారనే నెపంతో బుధవారం ఉదయం జలమండలి సిబ్బంది స్కూల్ వద్దకు వచ్చి డ్రైనేజీ మ్యాన్ హోల్‌ను పూడ్చే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న కొప్పుల స్కూల్ వద్దకు వచ్చి జలమండలి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జలమండలిలో కొందరుఅధికారులు ఇష్టానుసారంగా వ్యహరిస్తున్నారని పద్దతిని మార్చుకోవాలని హితవు పలికారు. ఓ ప్రక్క స్కూల్లో విద్యార్థులు ఉండగా డ్రైనేజ్ మ్యాన్ హోల్ ఎలా పగలకొడతారని ప్రశ్నించారు. అసలే వర్షాకాలం విద్యార్థులకు అనారోగ్య సమస్యలు తలెత్తితే ఎవరు బాధ్యత వహిస్తారని అన్నారు. సొంత అజెండాతోనే ఈ స్కూల్‌పై టిన్ పర్మిషన్ లేదనే సాకుతో డ్రైనేజ్ పగలకొట్టారని ఆరోపించారు. అదేవిధంగా కొన్ని కాలనీలలో సీవరేజ్ పేరుతో లక్షలకు లక్షలు ఫీజులంటూ నోటీస్‌లు ఇస్తారని తర్వాత సెటిల్‌మెంట్లు చేసుకోవడం అలవాటుగా మారిందన్నారు. వెంటనే స్కూల్ వద్ద డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పర్చాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు లక్షయ్య, గోపాల్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ మౌలిక సదుపాయాల సంస్థ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన చల్లా నర్సింహారెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, పార్టీ నాయకులు గంట లక్ష్మారెడ్డి, మజ్జిగ లక్ష్మారెడ్డి, నర్సింగ్‌రావు తదితరులు (ప్రభాతవార్త, హయత్‌నగర్)

## ట్రాఫిక్ నియమ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన : సిఐ లక్ష్మీమాధవి



ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సిఐ లక్ష్మీ

**ఉప్పల్, జూలై 10 ప్రభాతవార్త:** విద్యార్థులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఉప్పల్ లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ లక్ష్మీ మాధవి ప్రమోద్ కుమార్, ఎస్ఐ చిరంజీవి పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్య తీసుకోవాలి : వక్కలంక శ్రీనివాస్‌రావు

**ఎల్.బి.నగర్, జూలై 10 ప్రభాతవార్త:** బ్రాహ్మణులపై అన్షిత వ్యాఖ్యలు చేసినవా వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ బ్రహణ సేవా సంఘ సమైక్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్‌రావు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ పార్వతీపురానికి చెందిన దాసు పైలా అనే వ్యక్తి పేస్ బుక్ మాధ్యమముద్వారా బ్రాహ్మణ సమాజాన్ని, బ్రాహ్మణులను అనుచిత వ్యాఖ్యలతో పరుష పదజాలముతో అవమానకరంగా మాట్లాడాలని ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్‌కుమార్‌కి సంఘం నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణులను వైశ్యలకు పుట్టిన వారుగా చిత్రీకరిస్తూ చెప్పలేని వ్యాఖ్యలతో దూషించాడని తెలిపారు. బ్రాహ్మణుల మనోభావాలు దెబ్బతినే విధంగా, బ్రాహనులను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, దాస్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో రాష్ట్ర మహిళా కార్యనిర్వాహ కార్యదర్శి జయతులసి, హైదరాబాద్ ఉపాధ్యక్షులు బనిగిరి నాగరాజ్, కోశాధికారి రఘునందన్, ఎంవి.రమణారావు, నెప్పాలి శశి ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించండి : శ్రీవాణిఅంజన్

**ఎల్.బి.నగర్, జూలై 10 ప్రభాతవార్త:** డివిజన్లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఎల్బీ నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను



హేమంత్‌కేశవ్‌పాటిల్‌కు వినతి పత్రం అందజేస్తున్న శ్రీవాణిఅంజన్‌కుమార్

కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిషన్లోని సమస్యల గురించి వివరించి తక్షణం పరిష్కరించాలని, అభివృద్ధి పనులకు మంజూరైన నిధులతో పనులను పూర్తిచేయాలని కోరామన్నారు. జెబీకాలనీలో నీటినాలా పునరుద్ధరణ, దెబ్బతిన్న రోడ్లమరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. వీటితోపాటుగా నాలా పూడికలు, పారిశుద్ధ్య నిర్వహణ, వీధికుక్కల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

## సాయిరాంనగర్‌లో కొత్త సిసి రోడ్డు పనులు



సిసి రోడ్డు పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కార్పొరేటర్ గీత తదితరులు

**ఉప్పల్, జూలై 10 ప్రభాతవార్త:** చిల్కానగర్‌డివిజన్ సాయిరాంనగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిహెచ్‌ఎంసి అధికారులు నూతనంగా నిర్మిస్తున్న ప్రతి సిసిరోడ్డు వద్ద కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, అదే విధంగా సీసీరోడ్డు నిర్మించే సమయంనుంచి సిసి రోడ్ పనులు పూర్తయ్యేంత వరకు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు మౌలిక సదుపాయలు కల్పనకు తగు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ నాగేందర్, డిఇ నిఖిల్ రెడ్డి, ఎఇ రాజ్‌కుమార్,నాయకులు బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్‌యాదవ్, ఫోటో బాలు, కాలనీ సభ్యులు దుర్గాప్రసాద్, సుబ్బారావు, నాగేశ్వరరావు, సాబీర్ పాషా, నరసింహ, రాంబాబు,వేణుగోపాల్ రెడ్డి,మల, రూమి,భవాని, పద్మ, నీతాకుమారి ,ప్రమోదా ,సునీత తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల శంకుస్థాపన : సుధీర్‌రెడ్డి



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, జూలై 10 ప్రభాతవార్త :** బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్‌లో పలు కాలనీలలో అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డితోపాటు కార్పొరేటర్ లచ్చిరెడ్డి పనులు ప్రారంభించారు. ఇందులో భాగంగా టీచర్స్ కాలనీ ఫేస్-1 నార్త్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన మొదటి అంతస్తు ప్రారంభోత్సవం, టీచర్స్ కాలనీ ఫేస్-2లో వాకింగ్ ట్రాక్, పార్కు సుందరీకరణకు శంకుస్థాపన, బి.ఎన్.రెడ్డి.నగర్ కాలనీలో పార్కు సుందరీకరణ, వాకింగ్ ట్రాక్ నిర్మాణ శంకుస్థాపనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని పార్కులను దశలవారీగా అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ప్లే గ్రౌండ్స్ నిర్మాణాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ భారస అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, అనిల్‌చౌదరి, మాధవరం నర్సింగ్‌రావు, సామ బుచ్చిరెడ్డి, నక్క వెంకట్‌స్వామియాదవ్ పాల్గొన్నారు.

## మర్రి హన్మంత్‌రెడ్డికి నాయకుల పరామర్శ

**సరూర్‌నగర్, జూలై 10 ప్రభాతవార్త:** పితృ వియోగంలో ఉన్న నాదర్‌గుల్ మాజీ సర్పంచ్, బాలాపూర్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మర్రి హన్మంత్‌రెడ్డిని బుధవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె హన్మంత్‌రెడ్డి తండ్రి యాదిరెడ్డి మృతి పట్ల విచారం వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## మీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్, ఎస్‌ఐలకు సన్మానం

**సరూర్‌నగర్, జూలై 10 ప్రభాతవార్త:** మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఇన్స్‌పెక్టర్ నాగరాజు అదే విధంగా కొత్తగా వచ్చిన ఎస్‌ఐలను మీర్‌పేట్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దాసరి బాబు వారిని శాలువాలు, పూలమాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, మల్లికార్జున్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు దాసరి అరవింద్, దినేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ చౌరస్తాలో ఆశాల నిరసన

**సరూర్‌నగర్, జూలై 10 ప్రభాతవార్త:** డిమాండ్ల సాధన కోసం బుధవారం బాలాపూర్ చౌరస్తాలో ఆశావర్కర్లు నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు కనీస వేతనాలు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆశా అధ్యక్షురాలు నీలావతి, ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి, కోశాధికారి సుజాతలతో పాటు పాటు కౌసల్య, వరలక్ష్మి, సత్యవతి, సుజాత, రజని, అనిత, మంజుల, పుష్ప, హేమలత, రజిత తదితరులతో పాటు సిఐటియు నేత శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ సంక్షోభంలో చిక్కుకున్న శాసన మండలిని రద్దు చేయాలి : రాపోలు భాస్కర్



విలేకరులతో మాట్లాడుతున్న న్యాయవాది రాపోలు భాస్కర్

**సైదాబాద్, జూలై 10 ప్రభాతవార్త :** రాష్ట్రంలో రాజ్యాంగ సంక్షోభంలో చిక్కుకున్న శాసనమండలిని రద్దు చేయాలని హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ అన్నారు. కళ్యాణ్‌నగర్‌లోని తననివాసంలో విలేకరులతో మాట్లాడుతూ 120 మంది శాసన సభ్యులున్న తెలంగాణాలో రాజ్యాంగం ప్రకారం 40 మంది శాసనమండలి సభ సభ్యులుండాలని అయితే ఇటీవల ఆంగ్లో ఇండియన్స్ నామినేటెడ్ ఎమ్మెల్యేల సభ్యత్వాలను కేంద్ర ప్రభుత్వం 104వ రాజ్యాంగ సవరణద్వారా రద్దు చేయడంతో రాష్ట్రంలో ఎమ్మెల్యేల సంఖ్య 119కు తగ్గిపోయిందన్నారు. ఆర్టికల్ 168 ప్రకారం ప్రతి రాష్ట్రంలో శాసనసభ, శాసన మండలి ఉండాలని, అయితే శాసనసభలో ఉండే సభ్యుల్లో 1/3వ వంతు శాసనమండలి సభ్యులు ఉండాల్సి ఉంటుందన్నారు. ఆంగ్లో ఇండియన్స్ ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేయడంతో రాష్ట్రంలో శాసనమండలి సభ్యుల సంఖ్య 39కి పడిపోయిందని, అంతేగాకుండా చాలాకాలంగా రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయని అన్నారు. తెలంగాణాలో ప్రస్తుతం 37 మంది శాసనమండలి సభ్యులు మాత్రమే ఉన్నారన్నారు. కాగా 40మంది కంటే తక్కువగా శాసనమండలి సభ్యులుంటే ఆ సభకు రాజ్యాంగం ప్రకారం వాలిడిటీ ఉండదని, ఆ శాసనమండలిని రద్దు చేయాల్సి ఉంటుందని ఆర్టికల్ 171 పేర్కొంటుందన్నారు. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్ డీ లిమిటేషన్ యాక్ట్ ప్రకారం తెలంగాణాలో వెంటనే శాసనసభ సభ్యుల సంఖ్యను 153కు పెంచాలని, శాసనమండలి సభ్యుల సంఖ్యను 51కు పెంచాలని లేదా రాజ్యాంగ సంక్షోభంలో చిక్కుకున్న శాసనమండలిని రద్దు చేయాలని ఆయన కోరారు. ప్రస్తుత తెలంగాణా శాసన మండలిలో చట్ట ప్రకారం తగిన సభ్యుల సంఖ్య లేకపోవడంతో రాజ్యాంగ సంక్షోభంలో చిక్కుకుందని, ఛైర్మన్, సభ్యులు చట్ట వ్యతిరేకంగా కొనసాగుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై తాను రాష్ట్రపతి, గవర్నర్‌తో పాటు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి, రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతిపత్రాలను సమర్పించడం జరిగిందని, అంతేగాకుండా దీనిపై న్యాయపోరాటం చేస్తామన్నారు.